THE ANDHRA PATRIKA (WEEKLY EDITION) MADRAS

10 పేజీలు వెల 2 అణాలు.

ఆంధ్రరాష్ట్రంలోపల ధాన్యం స్వేచ్ఛారవాణా: ఆంధ్ర ముఖ్యమంత్రి ప్రకాశంగారి వివరణ —3 వ పేజీ

ఆంధ్రపత్రిక

ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధిపరచే విధానం: ప్రభుత్వ, ప్రతిపక్ష విధానాల విశదీకరణ —4 వ పేజీ

Regd. No. M. 5745 సంపుటం 40. సంచిక 259 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO ఆదివారము 20-12-1953

ఖోస్లాకమిటీ సిఫార్సుప్రకారం గోదావరి ప్రాజెక్టుల పరిశీలన

త్వరలో ప్లానింగ్ కమిషన్ ప్రతినిధుల సంఘాన్ని నియమించే అవకాశం

50 కోట్ల వ్యయంతో నదీజలాలను సద్వినియోగం చేసుకోవచ్చునని ఎస్. వి. రామమూర్తిగారి ప్రకటన

మద్రాసు, డిసెంబరు 19 : "గోదావరిలోయ విద్యుచ్ఛక్తి ప్రణాళికల అవకాశాన్నిగూర్చి ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోంది. ఖోస్లాకమిటీ సిఫార్సుల ననుసరించి గోదావరి లోయ నీటిపారుదల ప్రాజెక్టు విచారణకు ప్లానింగు కమిషను వారు త్వరలో శ్రీ కన్వర్ సెన్‌గారి అధ్యక్షాన ఒక కమిటీని నియమించనున్నారు. యాభై, అరవై కోట్లు వెచ్చించినట్లయితే గోదావరి జలాలను సద్వినియోగం చేసుకొనే ప్రాజెక్టుల నిర్మాణం చక్కగా సాగించవచ్చు" అని ప్లానింగు కమిషన్ సలహాదారు శ్రీ కొంతి వెంకట రామమూర్తిగారు నేడు ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

శ్రీ రామమూర్తిగారు హైదరాబాదులోని గోదావరి ప్రాజెక్టుల నిర్మాణాన్ని పరిశీలించి మొన్న మద్రాసు వచ్చారు. శ్రీ రామమూర్తిగారు గోదావరిలోయ ప్రాజెక్టులనుగూర్చి ఇట్లా చెప్పారు: గోదావరినదిలో నిల్వ ...

... గోదావరిపై ఏ పెద్దప్రాజెక్టు కట్టినా ... భూమి అంతా మునిగిపోయి, జరిగిన నష్టమంతా గంగపాలు కాగలదు ... చిన్న సంస్కరణ చెప్పడమూ ...

... స్థానాలకు శీతువులు అన్ని నామెలి దినికి వర్తించగలదు."

హైదరాబాదు ప్రాజెక్టులు

"హైదరాబాదులో గోదావరిపై రు. 70 కోట్లు వెచ్చించి వివిధప్రాంతాల్లో ప్రాజెక్టులు కట్టడానికి వారు అంచెనాలు, ప్లాను వేసి ఉన్నారు. కదంనది గోదావరిలో కలిసే ప్రాంతంలో మూడుకోట్లు రు. లు వెచ్చించి వారు రిజర్వాయరు కడుతున్నారు. దానివల్ల 70 వేల ఎకరాలు సాగులోకి రాగలదు. 1956 నాటికి అది పూర్తికాగలదు. ఆనకట్ట మట్టిగోడ కట్టారు. ఇటుక సున్నం రాతికట్టడం పూర్తి చేశారు. ఇంకో కట్టడం జరగాలి. రెండవఘట్టంలో కృష్ణాపురం వద్ద ప్రాజెక్టు కట్టాలని ప్రణాళికలు వేశారు. ఇందువల్ల 20 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుంది. దీనికి ..."

(5 వ పేజీ చూడుము)

పత్రికా రచయితలకు కార్మిక శాసనం వర్తింపు

ప్రజాసభలో అనధికార తీర్మానంపై చర్చ సందర్భంలో శ్రీ వి. వి. గిరిగారి హామీ

న్యూఢిల్లీ, డిసెంబరు 18 : పత్రికా రచయితలకు పారిశ్రామిక తగాదాల చట్టాన్ని వర్తింపజేసే అనధికార తీర్మాన సందర్భమున ప్రజాసభలో జరిగిన చర్చకు కార్మిక శాఖ మంత్రి శ్రీ వి. వి. గిరి సమాధానం చెప్తూ ఈ విషయమై ప్రభుత్వంవారు శ్రద్ధ, సానుభూతి కలిగివుండడం మాత్రమేగాక చర్య తీసుకొనే పనిలో పడుతున్నారని స్పష్టం చేశారు.

తీర్మానముయొక్క పరమార్థమును తాను అంగీకరిస్తున్నట్లు శ్రీ గిరి స్పష్టం చేసిన మీదట ప్రా॥ డి. సి. శర్మగారి తీర్మానమును సభ వారు నిరాకరించారు.

మంత్రి హామీని పురస్కరించుకొని శర్మగారు తీర్మానమును ఉపసంహరించుకొనగోరారు. కాని ప్రతిపక్షంవారి నిర్బంధంవల్ల దాన్ని ఓటుకు పెట్టాల్సి వచ్చింది. చాలామంది సభ్యులు గైరుహాజరుగా వున్నారు. తీర్మానానికి అనుకూలంగా 19 మంది వోటు చేశారు.

... తీర్మానంపై చర్చ 1½ గంటసేపు జరిగింది. అన్ని పార్టీలకు చెందిన సభ్యులూ తీర్మానమును ఉత్సాహపూర్వకంగా సమర్థించారు.

కార్మికశాఖమంత్రి చర్చకు సమాధానమిస్తూ ఈ విషయంలో ప్రభుత్వం వారి శ్రద్ధాసక్తులను, సానుభూతిని, శీఘ్రంగా చర్యతీసుకోవే గాఢ వాంఛను వ్యక్తం చేశారు.

పత్రికా కమిషనువారు ఈ విషయమై జనవరి 15 లోపుగా తాత్కాలిక నిర్ణయం చేయాలని కోరే సవరణను గూర్చి శ్రీ గిరి ప్రస్తావిస్తూ యిలా అన్నారు: "ఈ విషయమై నేను డా॥ కేస్కరును ప్రార్థించాను. పారిశ్రామిక సంబంధాల బిల్లు త్వరలో చర్చకు రానుండడంవల్ల జనవరి అంతంలోపుగా కమిషనువారు తమ అభిప్రాయాలు వెల్లడిస్తే పసందుగా వుంటుందని శ్రీ కేస్కరు ఇదివరకే కమిషనువారికి తెలియజేశారు. సభలోని వివిధ వర్గాలపక్షమున చేసిన ఈ ప్రార్థనను కమిషనువారు విచారిస్తారని ఆశిస్తున్నాను.

'వర్కింగ్ జర్నలిస్టులు ప్రత్యేకమైన ఎదటికి వస్తే ... ఇట్లయితే బాధలకు గురిఅవుతారని, ... అని కొంతమంది సభ్యులు అన్నారు. ఈ సందర్భమున నేను పత్రికా యజమానులకు విజ్ఞప్తి చేయగోరుతున్నాను. వర్కింగ్ జర్నలిస్టుల క్షేమలాభాలను ప్రభుత్వంవారు రక్షించగోరుతున్నారని వారికి తెలిసి ...

... త్వరలో చట్టం రూపం ... ఈ కార్మిక సంబంధాల చట్టము త్వరలో అమలులోనికి వస్తుందని ఆశిస్తున్నాను.

... ఈ నివేదికలు అందగానే ఈ ముఖ్యసమస్య విషయమై శ్రద్ధవహిస్తాము' అని శ్రీ రెడ్డిగారు తెలిపారు.

పాకిస్తాన్ వ్యాపార వాణిజ్యాలు

విధానం వివరిస్తూ వాణిజ్య మంత్రి ప్రకటన

... యుంటామని పాకిస్తాన్ వాణిజ్యమంత్రి ఫజలు అలీ ఇవ్వాళ అన్నారు. ఈ పత్రికా వాణిజ్యాలు ఉభయులకూ లాభసాటిగా వుండేటట్లు చక్కదిద్దుకొని ప్రోత్సహించవలసి వున్నదని అయన అన్నారు.

భారత పాకిస్తాన ఫిల్ముల మార్పిడిని ఎక్కువచేసే విషయం, ఇటీవల ఇక్కడకువచ్చిన భారతీయ ఫిలిం వ్యాపారులతో జరిగిన సంప్రతింపుల దృష్ట్యా ఇంకా పరిశీలనలో వున్నదన్నారు. భారతదేశ వార్తాపత్రికల దిగుమతిపై నిర్బంధాలేమీ లేవనీ, ప్రచారాన్ని బట్టి లైసెన్సు లిచ్చారనీ చెప్పారు. తాము దిగుమతిచేసుకోదలచిన బట్టలో సం భారతీయ వర్తకులకు ... పత్యుత్తరాలు జరుపుతున్నట్లు కూడా చెప్పారు. తమకు కావలసిన 4 కోట్ల రూ. ల బట్టలు 3 లేక 3½ కోట్ల రూ. ల బట్టను జపాన్‌నుంచి దిగుమతి చేసుకొంటున్నామన్నారు.



మద్రాసు ఆంధ్ర విశ్వకళాపరిషత్తు 27 వ స్నాతకోత్సవసభలో పరిషత్తు ఛాన్సలరు శ్రీ సి. ఎం. త్రివేదిగారి ఉపన్యాసం. స్నాతకోపన్యాస మిచ్చిన మద్రాసు గవర్నరు శ్రీప్రకాశ్ గారు ఎడమప్రక్కనూ, ప్రో-ఛాన్సలర్ రెజనాటి గోపాలరెడ్డిగారు కుడిప్రక్కనూ కూర్చొనియున్నారు.

నలభైకోట్ల వ్యయంతో నందికొండ ప్రాజెక్టు నిర్మాణం

ప్రథమఘట్టంలో 475 అడుగుల ఎత్తు ఆనకట్ట: 30 అడుగుల ఎత్తు పట్టర్ల ఏర్పాటు

ప్రాజెక్టుల నిర్మాణ క్రమంలో ఆంధ్రప్రభుత్వ వైఖరికి ప్లానింగ్ కమిషన్ ఆశ్చర్యం

మద్రాసు, డిసెంబరు 19 : ఖోస్లాకమిటీ సూచనలు ప్రాతిపదికగా, నందికొండ ప్రాజెక్టు ఆనకట్ట ఆంధ్ర హైదరాబాదు ప్రభుత్వాలు సమష్టిగా అంచనాలు పంపవలెనని ప్లానింగు కమిషనువారు సూచించినట్లు ఆంధ్రపత్రిక ప్రతినిధికి ప్లానింగు కమిషను విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తోంది. 475 అడుగులఎత్తుపైని 30 అ. పట్టర్లు ఏర్పాటైతే తెలంగాణాలో అరు లక్షల ఎకరాలకుపైగా, కృష్ణాడెల్టాలో ఏడు లక్షల ఎకరాల్లో రెండోపంట, నందికొండ ప్రాంతాల నాల్గు లక్షల ఎకరాల్లో పంటరాగలదని ఇంజనీర్లు అంచనా వేసినట్లు తెలుస్తోంది.

ఖోస్లాకమిటీవారు 475 అడుగుల ఆనకట్ట ఎత్తుగావాలని సూచించి ఉన్నారు ... హైదరాబాదువారు ఎక్కడ ప్రకటించారు ... రూ. 510.15 ...

ఉత్తర బర్మాలో ప్రభుత్వ సేనల విజయం

కమ్యూనిస్టు కేంద్రం వశం

రంగూన్, డిసెంబర్ 18 : ఉత్తర బర్మాలో కమ్యూనిస్టుల కేంద్రమైన ... వశమైనట్లు తెలిసింది ...

హరిజన సంక్షేమానికి 15 కోట్లు కేటాయింపు

—ప్రజాసభలో సూచనలు

న్యూఢిల్లీ, డిసెంబరు 18 : ... 1952లో ... హరిజన సంక్షేమానికి ... రూ. 15 కోట్లు ...

కుటుంబకమతం నిర్ణయ విధానంపై వోటింగు

హైద్రాబాద్ అసెంబ్లీలో ప్రతిపక్ష సవరణ ఓటమి

హైదరాబాద్, డిసెంబరు 18 : కౌలుదారీ బిల్లులోని 4 వ క్లాజు వోటింగ్‌కు వచ్చినప్పుడు సంస్థాన శాసనసభలోని ప్రతిపక్ష వర్గం సభ్యులు 69 మంది ఇవాళ వాకౌట్ చేశారు. సభల్లో మెజారిటీ అభిప్రాయాన్ని ప్రభుత్వం మన్నించనందుకు అసమ్మతిగా ఇలా చేస్తున్నట్లు వారు తెలియజేశారు.

కుటుంబకమతాన్ని ఎకరాల ప్రాతిపదికమీద కాక భూమిశిస్తు విధింపు ప్రాతిపదికమీద నిర్ణయించాలన్న అన్నాజీరావు గవానేగారి సవరణ డివిజనులో 90-69 వోట్లతో వీగిపోయింది. కాంగ్రెసు పార్టీలోని అసంతృప్తివర్గం సభ్యులందరూ ప్రభుత్వ పక్షానే వోటుచేశారు. విన్న జాతి సమాఖ్యకు చెందిన శ్రీమతి రాజామణీదేవి, చందర్ రావుగారు వోటింగులో పాల్గొనలేదు. ముఖ్య మంత్రి రామకృష్ణారావుగారిచే సవరించబడిన మీదట క్లాజు సభవారిచేత ఆమోదింపబడింది ...

... దేశపాండే గారు చెప్పారు.

తదనంతరం రాజారాం దేశపాండేగారితోసహా తమ తమ పార్టీల సభ్యులతో సహా వాకౌట్ చేశారు. సవరణకు అనుకూలంగా వోటుచేసిన స్వతంత్ర సభ్యుడు కొండ్రెడ్డి గారు కూడా వాకౌట్‌లో పాల్గొన్నారు. సమాఖ్య సభ్యులిద్దరు సభలోనే ఉండిపోయారు.

ఉద్యోగావకాశాల అభివృద్ధికై పంచవర్ష ప్రణాళికలో మార్పులు

—ప్రజాసభ తీర్మానం

న్యూఢిల్లీ, డిసెంబరు 16 : దేశంలో ఉద్యోగావకాశాలను పెంపొందించేందుకు గాను పంచవర్ష ప్రణాళికను మార్చాలనే తీర్మానాన్ని ప్రజాసభ నేడు ఆమోదించింది ...

... అంతకంతకు పెరుగుతున్నది. అందుచేత ఉద్యోగావకాశాలు పెంపొందించేందుకుగాను పంచవర్ష ప్రణాళికను తిరిగి సవరించాలి ... అని సభ అభిప్రాయపడుతున్నది.

ముందు ఎస్. సి. మిశ్రా ప్రాక్టిసర్ హీరేన్ ముఖర్జీ ప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధవహించాలనీ ... పూర్తిగా నిర్వహించాలనీ అన్నారు.

రేవా, డిసెంబరు 18 : రాజస్థాన్ శాసనసభకు జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థికి విజయం లభించింది.

పెట్రోలు ఉత్పత్తి కర్మాగార స్థాపన

శ్రీ కె. సి. రెడ్డి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 18 : ... 1952 సంII ప్రారంభించి ఈ ప్రాజెక్టు విషయమై ప్రభుత్వానికి ఒక నివేదిక అందించింది ... ఈ ప్రాజెక్టును చేపట్టాలనే సంకల్పం ... త్వరలో ... తీసుకోవాలి.

అమెరికాకు పాక్ స్థావరాలు: ఢిల్లీ కాంగ్రెసు వ్యతిరేకోద్యమం

న్యూఢిల్లీ, డిసెంబరు 19 : పాకిస్తానులో అమెరికా స్థావరాలు ఏర్పడే ప్రమాదం గురించి ప్రజలను హెచ్చరించే పెద్దపెద్ద పోస్టర్లు ఇవ్వాళ ఇక్కడ ప్రతిచోటా అంటించబడ్డాయి. ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి ... పాకిస్తానులో అమెరికా స్థావరాలు : భారతదేశానికి, ఆసియాకు ప్రమాదం.

... ఈ పోస్టర్లలో ... డిసెంబరు 20న జరిగే ... బహిరంగ సభలో పాల్గొనండి" అని ఆ ప్రకటన.

గోదావరి వరద బాధితులకు ఇండ్లు

మద్రాసు ఆంధ్ర మహిళల ప్రశంసనీయమైన కృషి

మదరాసు, డిసెంబరు 17 : గోదావరి వరదబాధితుల సహాయనిమిత్తమై మదరాసునందు మహిళలు సొమ్ము వసూలు చేసి ఇండ్లు కట్టించు నుద్దేశముతో మదరాసునందు వేరు వేరు ప్రాంతాలలో త్యాగరాయనగరు, అడయారు, మైలాపూర్, ట్రిప్లికేన్, కీల్‌పాక్, రాయపేట, జార్జిటౌన్‌ల మహిళా సంఘాలేర్పరచి సొమ్ము వసూలు చేయుటకు ప్రారంభించిరి.

ఆంధ్ర మహిళాసభ భవనములో ఈ నెల 12 వ సాయంత్రము 5 గం॥ ఈ సంఘాలన్ని శ్రీమతి రమణమ్మ చంద్రారెడ్డిగారి అధ్యక్షతను సమావేశమైనవి. శ్రీమతి సావిత్రీ రామకృష్ణ గారి ప్రార్థనతో సభ ప్రారంభమైనది. ఇప్పటివరకు వసూలైన మొత్తం సొమ్ము 8800/- రూ॥ తో రాజమహేంద్రవరములో తిరుపతులను చూచిన్వయముగా యిండ్లుకట్టుటకు నిర్ణయించిరి. అందుకుగాను శ్రీమతి కె. రామసుబ్బమ్మ (అఖిల భారతి ఆంధ్రరాష్ట్ర మహిళా సభ అధ్యక్షురాలు) శ్రీమతి పి. చంద్రమతిగారు (మాజీ అధ్యక్షులు ఆంధ్రరాష్ట్ర మహిళా సంఘం) ఎ. వివేకానందజీవి, బి. ఎ. (రాజమండ్రి మునిసిపల్ కౌన్సిలర్ ఆంధ్ర రాష్ట్ర తూర్పు గోదావరిజిల్లా మహిళాసభ కార్యదర్శిని) గార్లను కమిటీగా నిర్ణయించడమైనది. 100/- రూ॥ ఒక తాటాకు ఇల్లు తయారగును. 100/- ఇచ్చినవారి పేర ఆ. ఇల్లు కట్టుటకుగాను అదేవిధముగా 100 ఇండ్లు కట్టి ఆ కాలనీకి "మదరాసు మహిళా కాలనీ" అని పేరు పెట్టుటకు నిర్ణయించిరి. అధ్యక్షురాలు శ్రీమతి రమణమ్మ చంద్రారెడ్డిగారు ఇప్పటివరకు త్యాగరాయనగరు కమిటీ రూ॥ 3300/- లు అడయారు కమిటీ 660/- జార్జిటౌన్ కమిటీ రు 1700/- వసూలు చేసినట్లు తెలుపుతూ త్యాగరాయనగరు కమిటీ కోశాధికారిణి శ్రీమతి కమలమ్మ సూర్యారావుగారు, కార్యదర్శిని శ్రీమతి ఎస్. లక్ష్మీకాంతం కొండలరావుగారు అడయారు కమిటీ కోశాధికారిణి ముత్యాల రాణీ రాజ్యలక్ష్మమ్మగారు కమిటీ కార్యదర్శిని శ్రీమతి విశాలాక్షి రామనాధన్ గారు, జార్జిటౌన్ కార్యదర్శిని శ్రీమతి సతీతులసి కె.వి. రామస్వామిగారు, కోశాధికారిణి శ్రీమతి ధనలక్ష్మి సి. యస్. మూర్తి గార్లను ప్రశంసించుచూ వారు చేసిన సేవ శ్లాఘ్యమని నుడివిరి. శ్రీమతి చంద్రమతిగారు ఉపన్యసిస్తూ "ఈ సంఘాలవారు కొద్ది కాలములో పని మొదలు పెట్టి ఉత్సాహముతో ఈ వసూళ్ళు చేసినవారికి కృతజ్ఞత తెల్పిరి. అందరికన్న చాల అలస్యముగ విధి వసూలు చేయుట మొదలిడి ఎక్కువ మొత్తమును వసూలు చేసిన త్యాగరాయనగరు, అడయారు, జార్జిటౌన్ కమిటీవారు ప్రశంసనీయులు అని అన్నారు. అన్ని కమిటీలవారికి సభ తరఫున అభివందనములర్పించిరి. జనగణమనతో సభముగిసెను.

కాకినాడ జిల్లా మున్సిఫ్ కోర్టు

కర్నూలు, డిశంబరు 17 : హైకోర్టును సంప్రదించిన మీదట క్రిస్మస్ సెలవులు ప్రారంభమయ్యే తేదీనుంచి కాకినాడ జిల్లా మున్సిఫ్ కోర్టులో నియమించబడే జిల్లా మున్సిఫ్‌ల సంఖ్య ఒకటి అని నిర్దేశించుతూ ఆంధ్ర గవర్నరు ఉత్తరు విచ్చారు.

ఆంధ్రలో ప్రజారోగ్య సమస్యలు

వైద్య శాఖాధిపతులతో ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ సంజీవయ్యగారి చర్చలు

మదరాసు, డిసెంబరు 18: ఆంధ్ర ప్రభుత్వ ప్రజారోగ్య శాఖామంత్రి సంజీవయ్యగారు ఈ మధ్యాహ్నం ఆంధ్రరాష్ట్ర ప్రజారోగ్యవైద్యశాఖల కార్యాలయములను నుంగంబాకంలో దర్శించి ఆయా శాఖాధిపతుల తో ఆంధ్రరాష్ట్ర ప్రజారోగ్యవైద్య సమస్యలను గూర్చి గ్రామాల, పట్టణాల మంచినీటి వసతులు మురుగు నీటి వసతుల ఏర్పాట్ల గూర్చి 2 గం॥ సేపు సంప్రదింపులు జరిపారు.

మంత్రి సంజీవయ్యగారు నుంగంబాకం స్టెర్లింగ్ రోడ్డులో ఉన్న ప్రజారోగ్య వైద్యశాఖల కార్యాలయాన్ని 11-15 గంటలకు చూడవచ్చినప్పుడు ప్రజారోగ్య శాఖ డైరెక్టరు డా॥ డి. గవర్నర్లు వెంకటసుబ్బారావు, వైద్యోద్యోగుల డైరెక్టరు డా॥ జి. వి. రమణమూర్తి గారలు స్వాగతమిచ్చారు.

మంత్రిగారు మున్ముందు ప్రజారోగ్యశాఖ డైరెక్టరుతో ఆంధ్రరాష్ట్ర ప్రజారోగ్య వసతులను గూర్చి గంట సేపు మాట్లాడారు. ఆంధ్రరాష్ట్రంలో అనేక గ్రామాల్లో మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయవలసి ఉన్నది. అనేక పట్టణాలలో మంచినీటి వసతులు మురుగునీరుపాయే ఏర్పాటు చేయాలి. వీటి నిర్మాణాలకు ప్రణాళిక ప్రకారం ఒక కార్యక్రమం ఏర్పాటు చేయబడినది. కొన్ని పురపాలక సంఘాలు తాము అప్పు చేసుకొని ఈ కార్యక్రమాన్ని అమలు చేసుకోదలిచామనీ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రమంలో అయితే ఇప్పటిప్పటే తమకు విమోచన లేదని కోరుతూ ఉన్నారు. మద్రాసు ప్రభుత్వము సమిష్టిగా ఉండగా విశాఖపట్నం, మధుర మున్నగు కొన్ని పెద్ద పురపాలకసంఘాలను అప్పుచేసుకోవడానికి అనుమతిఇచ్చాయి. అదే విధముగా మిగతా పురపాలక సంఘాలు కోరుతున్నవి. ఆంధ్రరాష్ట్ర ఆర్థిక మంత్రి తెన్నేటి విశ్వనాధంగారు ఈ మధ్యన అనంతపురంలో మాట్లాడుతు స్థానిక సంస్థలు ఈపని చేయడం కన్న ప్రభుత్వమే అప్పుచేసి వారికి ఇవ్వగలదని చెప్పి ఉన్నారు. ఈ సమస్యను గూర్చి మంత్రిగారు ప్రజారోగ్యశాఖ డైరెక్టరు అభిప్రాయాలను గూర్చి తెలుసుకొన్నట్లుల తెలుస్తోంది.

ఆంధ్రరాష్ట్రానికి ప్రస్తుతం శానిటరీ సౌకర్యవ్యవహారాలు చూసే చీఫ్ ఇంజనీరు అంటూ వేరే లేదు. ఒక అసిస్టెంటు మాత్రం ఉన్నారు. ఈ వ్యవహార ప్రాధాన్యాన్నిబట్టి ఇందు నిమిత్తం అట్టి ప్రత్యేకోద్యోగి ఒకరు అవసరమని తెలుపబడుతోంది.

ఆంధ్ర రాష్ట్రంలో హెల్తాఫీసర్లుగా పనిచేయడానికి వైద్యులు తగినంతమంది ముందుకు రావడం లేదనీ దీనికి కారణం వారి జీతాలు ఆకర్షణీయంగా లేక, ప్రయివేటు ప్రాక్టీసు అనుమతించక పోవడమని తెలుపబడుతోంది. ఫస్టుక్లాసు హెల్తాఫీసురు రు 260/- ఇస్తున్నారు. ఎం.బి.బి.ఎస్. పరీక్ష ఇచ్చిన వారికి మూడు నెలలు ప్రత్యేక శిక్షణ పొందాక, వాళ్లేండ్లలోగా బి. ఎస్. ఎస్. సి. పరీక్ష గూడా ప్యాసవవలసి ఉంది. వైద్యులు ఈ ఉద్యోగాలకు వచ్చేటట్టుల ప్రోత్సహించేటటుల జీతాలు హెచ్చు చేసి, ప్రయివేటు ప్రాక్టీసు అనుమతించియో, తగు కట్టుబాటు చేయకపోతే ఇది పెద్ద సమస్యగా పరిణమించేటట్లున్నదట. అనుభవం కల్గిన పెద్ద వైద్యులు త్వరగా రిటైరై పోతున్నారు. కొత్త వారు ముందుకురాక, తగిన శిక్షణ సకాలంలో తగినంత మందికి ఇవ్వకపోతే చాలా ఇబ్బంది కలుగుతుందని అంటున్నారు. దీన్ని గూర్చి గూడా మంత్రిగారు మాట్లాడినటుల తెలుస్తోంది.

శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, వాక్సినేటర్లకు తర్ఫీదు ఇచ్చే సంస్థలు ఆంధ్ర రాష్ట్రంలో లేవు. మద్రాసులో నే ఇట్టి సౌకర్యాలు వున్నవి. ఆంధ్ర రాష్ట్రంలో ఇట్టి ప్రత్యేక మ్నాయ సౌకర్యాలు కలుగచేసుకోవలసిన అవసరాలను గూర్చి మంత్రిగారు ప్రజారోగ్యశాఖ డైరెక్టరుతో మాట్లాడినటుల తెలుస్తోంది.

వాక్సిను అవి సప్లయిచేసి, రక్త పరీక్ష అవి జరిపే కింగ్ ఇన్‌స్టిట్యూట్ వంటి సంస్థను గూడా ఒకదాన్ని ఆంధ్రరాష్ట్రం ప్రారంభించవలసి ఉంటుంది. గిండీ సంస్థ ఆంధ్రరాష్ట్ర నిర్మాణచట్టం ప్రకారం సమిష్టి సంస్థగా పరిగణింపబడినా ఒప్పందాన్ననుసరించి కొంత గడువులోగా ఆంధ్రరాష్ట్రంగూడా ఇట్టి సంస్థ నొకదాన్ని నెలకొల్పుకోవలసి ఉన్నది. దీన్ని గూర్చి గూడా మంత్రిగారు మాట్లాడారని తెలుస్తోంది.

తర్వాత ఆంధ్రరాష్ట్రంలో ఉండే మలేరియా, పాండు, దయ్యి, కుష్టు, క్షయ మున్నగు వ్యాధినివారణకు తగు సౌకర్యాలనుగూర్చి మంత్రిగారు మాట్లాడారు. ఆంధ్రరాష్ట్రానికి 88 వేలపౌన్లు డి. డి. టి. సరఫరా చేయబడింది. మలేరియా నివారణకు ఇరవై ఐదుల జనాభాకు ఇది వినియోగపడవచ్చు. ఇది అవసరానికి చాలకపోవచ్చు.

శ్రీకాకుళం, నూజివీడు, మున్నగు ప్రాంతాల్లో బోదకాలు కూడా ఆకస్మికమైన బోదవ్యాధి ప్రబలంగా ఉంది. దీని నివారణకు ప్రపంచ వైద్య సంస్థవారు శాల్యుజీవులు, కొంత పెన్సిలిన్‌ మందు ఇచ్చారు. ఆంధ్రప్రభుత్వం దాన్ని వినియోగించేసే సిబ్బందిని పెట్టుకొని పనిచేయవలసి ఉంది. ఇందునిమిత్తం ప్రజారోగ్యశాఖ డైరెక్టరు ఒక ప్రణాళికను రచించారు. ఆ ప్రకారం పనిజరుగుగలదు.

క్షయవ్యాధి నివారణ

ఆంధ్రరాష్ట్రంలో ఇప్పుడు మదనపల్లి, రాజమహేంద్రవరములలో క్షయనివారణకు రెండు మిషనరీ ఆసుపత్రులు ఉన్నవి. ఈ మధ్యనే నెల్లూరులో మరో ఆసుపత్రి కొందరి ఔదార్యంవల్ల ప్రారంభింపబడ్డది. నెల్లూరులో ఉన్న ఈ ఆసుపత్రిలో క్షయ రోగులకు చికిత్స చేసే ఏర్పాట్లు 40 నుంచి 100 వరకు రోగుల మంచాల సంఖ్యను పెంచుతున్నారని తెలుస్తోంది. జిల్లాకు ఒక క్షయనివారణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు. ప్యాపలి కేంద్రాన్ని గూర్చిగూడా మంత్రిగారు మాట్లాడారు.

ఆంధ్రదేశంలో క్షయవ్యాధి ఒకటి విపరీతంగా వ్యాపిస్తోంది. దీన్ని పరిశీలన చేసి, నివారణ మార్గాలను సూచించడానికి కుష్టువ్యాధి విచారణోద్యోగి నొకరిని ఆంధ్ర ప్రభుత్వంవారు త్వరలో నియమించనున్నారట. ఈ విషయాలను గూర్చిగూడా మంత్రిగారు ప్రజారోగ్యశాఖ డైరెక్టరుతో ముచ్చటించారని తెలుస్తోంది.

తర్వాత 12-15 నుంచి 1-15 వరకు వైద్యశాఖ డైరెక్టరు డా॥ డి. వి. రమణమూర్తి గారితో ఆయా జిల్లాల్లో ఉండే ఆసుపత్రులు, వాటిల్లో ఉన్న సౌకర్యాలు, వెంటనే చేయవలసిన పనులు, ప్రభుత్వ వైద్యుల కష్టసుఖాలు, ప్రజల అవసరాలను గూర్చి ముచ్చటించారు. తర్వాత మంత్రి గారిని ఆయా శాఖాధిపతు లిద్దరూ సాగనంపారు.

సహకార రిజిస్ట్రారు కార్యాలయం

ఆంధ్రరాష్ట్ర సహకారశాఖా మంత్రి సంజీవయ్యగారు నిన్న మధ్యాహ్నం 3గం.ల నుంచి 4 గం.ల వరకు రాయపేటలోని ఆంధ్రరాష్ట్ర సహకారశాఖ కార్యాలయాన్ని చూచి, సహకారశాఖ రిజిస్ట్రారు కె. ఎస్. సుబ్రహ్మణ్యం నాయుడుగారితో సహకారశాఖ ప్రయోజనాలను సర్వతోముఖంగా విస్తృతంచేసే మార్గాలనుగూర్చి సంప్రతింపులు జరిపారు. కార్మికులకు అధికంగా సహకారసంఘాలను ఏర్పాటు చేయడము, భవననిర్మాణ సహకారసంఘాలు, ఏకలార్థ సహకారసంఘాలు, చేనేత సహకారసంఘాలు, వ్యవసాయ కూలీలు-వీటన్నిటినిగూర్చి విపులంగా మాట్లాడారు.

ఆంధ్రరాజ్య కేంద్ర భూమితనఖా బ్యాంకు

తర్వాత మంత్రిగారు ఆంధ్రభూమి తనఖా బ్యాంకు ఆర్మేనియన్ వీధిలో ఉన్న ఆంధ్ర కేంద్రభూమి తనఖా బ్యాంకు కార్యాలయాన్ని దర్శించారు. బ్యాంకు అధ్యక్షులు బుర్రా వెంకటసుబ్రహ్మణ్యం, కార్యదర్శి మోదర్ల దత్తాత్రేయులు గారలు వారికి స్వాగతమిచ్చి లోపలకు తోడ్కొని పోయారు. మంత్రిగారి గౌరవార్థం అల్పాహారవిందు చేశారు.

విందు అనంతరం మంత్రిగారు బ్యాంకు అధ్యక్షులతోను, కార్యదర్శితోను, సహకారసంఘాల రిజిస్ట్రారు గారితోను, మద్రాసు బ్యాంకుఅధ్యక్షులు భోగరాజు వెంకటరత్నం గారితోనూ మాట్లాడారు.

పిఠాపురం చెరకు మిల్లులకు మరికొన్ని గ్రామాల అనుబంధం

కర్నూలు, డిసెంబరు 17 : మదరాసు రాష్ట్ర చక్కెర ఉత్పత్తి కర్మాగారాల కంట్రోలు చట్టంప్రకారం, రామచంద్రపురం తాలూకాలోని కోరుమిల్లి, టాన్నెపూడి, పందలపాక, పెదురుపాక, రాయవరం, మహేంద్రవాడ, అనపర్తి, బొల్లగ్రామాలనూ, పెద్దాపురం తాలూకాలోని జిడ్డనపల్లి, పెద్దనపల్లి, యర్రవరం, రామచంద్రపురం, గోజిడ, తామరాడ, పాలెం, చిల్లంగి, జగపతిపట్నం, గ్రామాలనూ ఇదివరకే పిఠాపురంలోని కిర్లంపూడి చెరకు మిల్లులకు రిజర్వు చేస్తూ చేయబడిన గ్రామాల షెడ్యూలులో అనుబంధించవలసిందిగా ఆదేశిస్తూ రెవిన్యూ కమిషనరు ఉత్తరు విచ్చారు.

"మెట్కాఫ్" బహుమతి ప్రదానం

కర్నూలు, డిసెంబరు 17 : 1953 వ సంవత్సరానికి "మెట్కాఫ్" బహుమతి ఎమ్. ఎస్. సి. విద్యార్థులు శ్రీ వి. సూర్యనారాయణ, వి. లక్ష్మీనారాయణగారలకు ఇవ్వబడినది. ఆంధ్ర విశ్వవిద్యాలయం [illegible] ప్రకటించారు. [illegible] వారికి ఆ బహుమతి ఇవ్వబడినది.

కమ్యూనిస్టుల వలలో పడరాదు

చేనేతవారికి శ్రీ ప్రగడ కోటయ్యగారి హెచ్చరిక

చెరుకుపల్లి, డిసెంబరు 16: ఆంధ్ర రాష్ట్ర చేనేతకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారు క్రితం శుక్రవారంనాడు కవగాల గ్రామమున జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ, "చేనేత పరిశ్రమాభివృద్ధి కోరుతూ ఉన్నామని చెప్పుకొనే కమ్యూనిస్టులకు, నేతివృత్తులపై ప్రతికేవారియెడ కించిత్ అభిమానం గూడా లేదు. కనీసం చేనేతబట్టలు గూడా ధరించరు. వారి ప్రచారాని మోసపోరాదు" అని చేనేతవారిని హెచ్చరించారు.

కమ్యూనిస్టులు ప్రతి సమస్యను స్వప్రయోజనానికి వినియోగించుకొంటారు. అదే వారి కార్యక్రమము అని కోటయ్యగారు అనగా, సభలో కొందరు కమ్యూనిస్టులు కేకలు వేశారు. కాని తిరువాత సర్దుమణిగింది. ఎవరైనా, తమసమస్యలను బాపూజీ చూపిన అహింసాత్మకవిధానంలో పరిష్కరించుకొనడం ఉత్తమమని కోటయ్యగారు సలహాయిచ్చారు.

త్వరలో చేనేతపరిశ్రమకు శాశ్వత రక్షణ సమకూరగలదని ఆశిస్తున్నామని శ్రీ కోటయ్యగారన్నారు.

సభకు గుంటూరుజిల్లా చేనేత కాంగ్రెసు శ్రీ గుర్రం మల్లయ్యగారు అధ్యక్షత వహించారు.

చేనేత సత్యాగ్రహంలో శిక్ష విధింపబడివిడుదలైవచ్చిన శ్రీయుతులు జొన్నాదుల చలపతిరావు, రాచాబత్తుని గురుమూర్తి, మరి 7 గురు కార్యకర్తలకు కవగాల చేనేతకాంగ్రెసు, చేనేత సహకారసంఘసభ్యులు ఘనమైన స్వాగతమిచ్చారు. అక్కల కోటయ్యగారు సభలో ఉపన్యసిస్తూ, చేనేతవారి కోర్కెలను ప్రజలు బలపరచి, ప్రభుత్వం చేనేతకు చీరలు, ధోవతులు కేటాయించేట్లు చేయాలని విజ్ఞప్తిచేశారు.

గుర్రం మల్లయ్యగారు ప్రసంగిస్తూ "చేనేత పారిశ్రామికుల క్షేమాన్ని కోరుతున్నామనిచెప్పే యే రాజకీయ పార్టీఅయినా, మొదట చేనేతవస్త్రాలను ధరించి, ఆ తర్వాతనే యితరులకు చెప్పాలి. అప్పుడే ప్రజలు వారిని విశ్వసిస్తారు" అని అన్నారు.

దిష్యాదాసులైన కమ్యూనిస్టుల మాటలకు మోసపోరాదని హెచ్చరించారు.

చెరుకుపల్లి

13 వ తేదీ సాయంకాలం చెరుకుపల్లిలో జరిగిన బహిరంగ సభలో శ్రీ ప్రగడ కోటయ్యగారు ఉపన్యసిస్తూ, కమ్యూనిస్టులు నాయకత్వం కాజేయాలన్న తృష్ణతో ప్రతి సమస్యను ప్రజలముందు ధ్యేకరవు పెట్టడం మినహా వారు చేసే పరిష్కార ప్రయత్నం శూన్యమని, వ్యవసాయకూలీల నికృష్టజీవనమునకు వాపోవడంతప్ప, శాసనసభలో ప్రతిపక్షంగా వ్యవహరిస్తూకూడా, భూసంస్కరణలనిమిత్తం ఒక అనధికారంబిల్లునైనా ప్రతిపాదించలేదని, భూస్వాములపై అదనంగా పన్ను వేయడానికిగూడా శారంగీకరించుటలేదని విమర్శించారు.

రాజధాని తీర్మానం అసెంబ్లీలో ఓటింగుకు వచ్చినప్పుడు ఎందుకు మీరు తటస్థంగా ఉన్నారు అని సభలో ప్రశ్నించగా, అసలు గుంటూరు ప్రతిపాదన చేసింది నేను; కమ్యూనిస్టులు, కృషికార్ పార్టీవారు, కాంగ్రెసువారు అనేక సవరణలు ప్రతిపాదించడం చూచి, ముఖ్యరాజకీయాలుమారి అసలు సమస్యే మర్చిపోయినారేమో తలంపుతో, యిది అసలు యిప్పుడు తేలే సమస్యగాదని, ప్రస్తుతము మిన్నకుండుటే మంచిదేనన్న భావంతో తటస్థంగా ఉన్నానని కోటయ్యగారు చెప్పారు. తానెప్పుడూ ప్రకాశం గారి ప్రభుత్వాన్ని బలపరచేవాడిననీ అందువల్ల వారిని అనుసరించడంవినా వేరు మార్గం గోచరించలేదనిగూడా ఆయన అన్నారు.

స్వామి సీతారాం సలహా

చేనేత కాంగ్రెసు నాయకులు శ్రీయుతులు ప్రగడకోటయ్య, అక్కల కోటయ్య, గుర్రం మల్లి, కొండ ఆదిశేషయ్య, ఆకురాతి లక్ష్మయ్యగారలు యీనెల 12 వ తేదిమధ్యాహ్నం వినయాశ్రయంలో స్వామి సీతారాంను దర్శించి, చేనేతవారియిక్కట్లను, సత్యాగ్రహమునుగురించి వారికి వివరించారు.

చేనేతపరిశ్రమ యిబ్బందుల నివారణకు సాత్వికపోరాటం సాగించడను సముచితమేనని వారన్నట్లు తెలిసినది.

కోటాకు రెండువేల గజముల నూలు తీయగల [illegible] చరఖా తిరుపూరులో పరిశీలింపబడుతున్నదని, కొద్దిరోజుల లో అఖిలభారతి చరఖాసంఘ కార్యదర్శి యిక్కడికి వస్తున్నారు. అప్పుడు వీరియిబ్బందులను తెలపండిఅనిగూడా స్వామీజీ సలహాయిచ్చారట.

14 వ తేదీన రేపల్లె తాలూకా రాజవోలు గ్రామంలో చేనేతసత్యాగ్రహులకు స్వాగతం యివ్వబడింది. ఆ సందర్భంలో జరిగిన సభలో శ్రీయుతులు అక్కల కోటయ్య, ప్రగడ కోటయ్య, గుర్రం మల్లయ్య, [illegible] పరిరాఘవరావులు ఉపన్యసించారు.

నిమ్నజాతి సమాఖ్యను వదలి కాంగ్రెసు పార్టీలో చేరిక

ముగ్గురు హైదరాబాదు శాసనసభ్యుల నిర్ణయం

హైదరాబాదు, డిసెంబరు 17: సంస్థాన శాసన సభలో నిమ్నజాతి సమాఖ్యకు చెందిన ముగ్గురు సభ్యులు శ్రీమతి రాజామణీదేవి, బి. రాజారాం చందర్ రావుగార్లు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో సహసభ్యులుగా చేరడానికి నిశ్చయించుకొన్నారు. తమ ఈ సంకల్పాన్ని తెలియజేస్తూ పార్టీలో ప్రవేశమిప్పించవలసిందిగా వీరు ముగ్గురూ పార్టీ నాయకుడు రామకృష్ణరావుగారికి అర్జీకూడ పెట్టుకొన్నారు. ఈఅర్జీని గురించి పార్టీ త్వరలో నే ఆలోచింపనున్నదని కాంగ్రెసు పార్టీ కార్యదర్శి దవాద్ హుసేన్ గారు ఇవాళ ఇక్కడ పత్రికావిలేఖరులతో అన్నారు.

నిమ్నజాతులమంచికోసమే తామీ నిర్ణయానికి వచ్చినట్లున్ను, ఈ సందర్భంలో తాము కాంగ్రెసు పార్టీని కొన్ని కోరికలు కోరినట్లున్ను వాటికి గనక వారు సమ్మతిస్తే ఆపార్టీలో చేరడం పడవచ్చుననీ, అసెంబ్లీలో నిమ్నజాతుల విషయమేదైనా ప్రస్తావనకు వచ్చినప్పుడు తమకు వోటింగుస్వేచ్ఛ ఆకోరికల్లో ఒకటనీ, నిమ్నజాతుల ట్రస్టు నిధికి ఏటా 30 లక్షల రూపాయల గ్రాంటు ఇవ్వాలని కూడా కోరామనీ శ్రీమతి రాజామణీ దేవి గారు మా విలేఖరితో చెప్పారు. పోతే ఇక నిమ్నజాతి సమాఖ్యకు చెందిన ఇద్దరు సభ్యులు నరీకర్, జాదవ్ గార్లు ప్రతిపక్షంలో ఉంటారు.

(స్వ. వి.)

శ్రీకాళహస్తీశ్వరాలయం

విరాళముల నిమిత్తం భక్తులకు విజ్ఞప్తి

కాళహస్తి, డిసెంబరు 16: శ్రీ కాళహస్తీశ్వరాలయ కార్యనిర్వాహక సభ్యుడు శ్రీ. చింతమురెడ్డి వీరాస్వామి గారు యీ విజ్ఞప్తి చేస్తున్నారు:

పృథివ్యాప స్తేజో వాయురాకాశంబులను పంచలింగంబులు గల పంచక్షేత్రంబులలో సత్యోత్తమమైన స్వయంభూవాయు లింగ నిలయంబగు శ్రీ జ్ఞానప్రసూనాంబా సమేత శ్రీ కాళహస్తీశ్వరస్వామి ఆలయము హిందూదేశమున కంతకు ప్రధానమైనదనిన్నీ భక్తాదులకు సులభముగా మోక్షము నొసంగ దగునట్టి క్షేత్రమనిన్నీ, హిందూదేశమునకే గాక ఇతర దేశములకు గూడా విదితమే. ఉత్తరవాహినీయగు స్వర్ణముఖీ నదీ ప్రాక్తటి తీరమున వెలయు కైలాస నిలయంబున అనేకమంది భక్తులు తపమాచరించి సాయుజ్యమును పొందినటుల మన స్థలపురాణము ఘోషించుచున్నది. ఇట్టి ఆలయములో నిత్యనైవేద్య దీపారాధనకున్ను నౌకరుల జీతములకున్ను ఒక సంవత్సరం సెలవు మొత్తం ధాన్యం 264 పుట్లున్ను రొక్కం రు. 15,000/- లున్ను అయినపరిపోవును. ఈ యాలయమునకు స్థిర ఆదాయము వొసగునటువంటి గ్రామాదులను ప్రభుత్వము స్వాధీనపరచుకున్నందువల్ల కొంత రాబడి తగ్గిపోయినది అయినప్పటికిన్ని గుడివాడ తాలూకా వాస్తవ్యులు కీ॥ శే॥ చిట్టా ప్రగడ సీతారామాంజనేయులు గారు ధర్మముగా సమర్పించిన 100000/- లు విలువ చేయగల యా 40 ల భూములలో వచ్చే ధాన్య 314 పుట్లున్నూ భక్తాదులగు యాత్రికులవల్ల వచ్చే అభిషేక అర్చన హారతి ప్రవేశ కట్నముల వల్లనున్ను ఆలయము తాలూకు యిండ్లబాడుగలువగైరా యావత్తు వరుమానములవల్లనున్ను నిత్య నైవేద్య దీపారాధనలకు నౌకరుల జీతములకు సరిపోవును, కానీ, అప్పటికప్పుడు కావలసిన సెలవులకు వచ్చేవరుమానములను యెదురుచూచుటలో రెండు అణాలవస్తువు నాలుగు అణాలకు గూడా కొనవలసివస్తున్నది. ఇందువల్ల వచ్చే వరుమానములు చాలక పోవుటయేగాక ఆయా వేళకు జరుగవలసిన కార్యక్రమములుగూడా సక్రమముగా జరుగుటకు వీలుకాకపోవుచున్నది గాన భక్తాదులు ధర్మపరులగు మన శ్రీ కాళహస్తి తాలూకా ప్రజలు యావన్మందిన్ని ఒక సంవత్సరము నైవేద్యములకు సరిపోవుధాన్యము ధర్మరూపముగా ఆలయ కార్యనిర్వాహక సభ్యులద్వారా శ్రీ కాళహస్తీశ్వరస్వామివారి దేవస్థానం ఆఫీసుకేలు వేశిన రశీదుపుస్తకాలలో దూస్తిపేటులో మీ చేవ్రాలు చేసి ఒరిజనల్ రశీదు పొంది ధర్మను సమర్పించవలయునని విజ్ఞప్తి. ధాన్యము పూర్తిగా వసూలైనవెంటనే మన జిల్లాలోనున్ను యితరజిల్లాలలోను పర్యటన చేసి గోపుర్ము కొంత వసూలు చేయవలెనని సంకల్పం.

కర్నూలువద్ద విమానాశ్రయ నిర్మాణం

కర్నూలు, డిసెంబరు 18 : కర్నూలు సమీపంలో విమానాశ్రయం నిర్మించేవిషయంగురించి ప్రభుత్వం ఇంకా శ్రద్ధగా ఆలోచిస్తున్నది. ఇందుకు అవసరమైన వాతావరణ వివరాలు తయారుచేయవలసిందిగా ప్రభుత్వం ఇరిగేషన్‌శాఖ ఛీఫ్ ఇంజనీరును ఆదేశించినట్లు అధికారరీత్యా తెలిసింది. ఈ పట్టణానికి ఎటునుంచి ఏగాడ్పులు ఎంతెంతగా వీస్తవి? గాలి ఎంతబలంగా వీస్తుంది. అనేవిషయాలకు సంబంధించిన వివరాలను ఛీఫ్ ఇంజనీరు సేకరించుచున్నట్లు తెలుస్తున్నది. (స్వ. వి.)

అభివృద్ధి కార్యక్రమ సమస్యలు

విశ్వవిద్యాలయాల పరిశోధన

న్యూఢిల్లీ, డిసెంబరు 17: జాతీయాభివృద్ధి కార్యక్రమాల సందర్భంలో వచ్చే ఆర్థిక, సాంఘిక, నిర్వహణాది వివిధ సమస్యలను విశ్వవిద్యాలయాలు మొదలైన సంస్థలద్వారా పరిశోధింపజేసే నిమిత్తం పంచవర్ష ప్రణాళికలో 50 లక్షలు కేటాయించబడ్డది. అనేక విషయాల్లో తగినన్ని వివరాలు లేనందువల్ల ఈసంస్థల ద్వారా ప్రత్యేక సమస్యలమీద దర్యాప్తు జరిపించాలని ఉద్దేశించబడ్డది. దీనికోసం ప్లానింగు కమిషన్ ఉపాధ్యక్షుడు వి. టి. కృష్ణమాచారిగారి అధ్యక్షతన పరిశోధన కార్యక్రమాల కమిటీ ఒకటి ఏర్పాటయింది.

ఈ పరిశోధనల సందర్భంలో విశ్వవిద్యాలయాలు మొదలైనవి ఏయే పద్ధతులను సరించాలో వివరిస్తూ ప్లానింగ్ కమిషన్ త్వరలోనే తెలియపరుస్తుందని ఇక్కడ తెలియవచ్చింది.

ఇప్పటికే ఈసంస్థల దగ్గర నుంచి పథకాల్లో ఈక్రిందివాటిని పరిశోధన కార్యక్రమాలు ఆమోదించింది.

1) బొంబాయి రాష్ట్రంలో కౌలుదారీ సంస్కరణలవల్ల కలిగే ఆర్థిక సాంఘిక సమస్యలపై భారత వ్యవసాయార్థిక సంఘం (బొంబాయి) పూనా గోఖలే ఇన్‌స్టిట్యూట్ ల పరిశోధనలు జరుపుతవి.

2) భాక్రా-నంగాల్ ప్రాజక్టులో పెట్టుబడి సమస్య దానివల్ల ఉద్యోగాలు కలిపించే సమస్యనూ ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ పరిశీలిస్తుంది.

3) ప్రాంతీయాభివృద్ధి సమస్యలను అనేక ఇతర సంస్థలు పరిశీలిస్తవి.

కర్నూలులో ఉద్యోగులకు ఇండ్లు

సమూనాల పరిశీలనకు ఇంజనీర్ల విజయవాడ ప్రయాణం

కర్నూలు, డిసెంబరు 18: పుయ్యూరులోని పంచదార ఫ్యాక్టరీ యజమానులూ, తాడేపల్లిలోని కృష్ణా సిమెంట్ ఫ్యాక్టరీ యజమానులూ విజయవాడలోని ఆంధ్రసిమెంట్ ఫ్యాక్టరీయజమానులూ తమసిబ్బందికి ఏర్పాటు చేసిన నివాసగృహాలను చూడడానికి గాను చీఫ్ ఇంజనీరు శ్రీ హైదరిక్, స్పెషల్ ఇంజనీరు శ్రీ కోయిల్ పిళ్లై గారలు మొన్న సాయంకాలం ఇక్కడినుంచి విజయవాడకు వెళ్లారు.

వారు ఆయా కేంద్రాలలో ఆయా ఉద్యోగులకు ఏర్పాటు చేయబడిన నివాసగృహాలు చూచివచ్చిన తర్వాత వారికి కలిగే అభిప్రాయాల ద్వారా, ప్రభుత్వోద్యోగులకు ఆంధ్రప్రభుత్వం ఈపట్టణంలో నిర్మించ తలపెట్టిన నివాసగృహాల ఋడనమూనాలు (డిజైన్లు) తయారు చేయబడగలవని తెలుస్తున్నది.

కర్నూలు ఇండ్లనిర్మాణానికి సిమెంటుతో తయారుచేయబడిన ఇటుకలను ఉపయోగించాలనే ఆలోచన ఒకటి ఉన్నట్లు కనిపిస్తుంది. తక్కువ సిమెంటుతో తయారుచెయ్యడానికి వీలైన బోలు (లోపల ఖాళీగా వుండే) సిమెంటు ఇటుకలను ఇండ్లనిర్మాణానికి ఉపయోగించడం మంచిదా అనే విషయం ఇంజనీర్లు పరిశీలిస్తున్నారు. పుయ్యూరు పంచదారఫ్యాక్టరీ యజమానులు తమసిబ్బందికి నివాసగృహాలు కట్టించడంలో ఈరకం బోలు సిమెంటు ఇటుకలను ఉపయోగించారు. వీటని తయారుచెయ్యడానికి కావలసిన యంత్రాలను ఉచితంగా ప్రభుత్వానికి సప్లయి చేయిస్తానని పుయ్యూరు పంచదారఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వి. రామకృష్ణగారు ఆంధ్రప్రభుత్వానికి వాగ్దానం చేసినట్లు తెలుస్తున్నది. (స్వ. వి.)

కర్నూలులో ఉద్యోగుల గృహాల నిర్మాణం

ఛీఫ్‌యింజనీరు వివరణ

కర్నూలు, డిసెంబరు 18. భవనాల ఛీఫ్ఇంజనీరు శ్రీ హైదరిక్ గారు విజయవాడనుండి యీఉదయం యిచటకు వచ్చారు. పుయ్యూరులో పంచదారఫ్యాక్టరీ సిబ్బందిగృహాలు వారు చూశారు.

సూచితేఖరితో ప్రసంగిస్తూ వారు ఉయ్యూరులో కట్టబడిన ఇళ్లమాస్తరుగా ఇక్కడ నిర్మించాలంటే ఇంకా ముందుగానే పని ప్రారంభించి వుండవలసి వుంటుందనీ, త్వరగా నిర్మించాలంటే అపద్ధతి సహాయకారి కాదనీ అన్నారు. మార్చి ఆఖరులోగా కర్నూలులో యిళ్లు నిర్మించడం పూర్తికావాలని చెప్పారు.

త్వరగానూ, చౌకగానూ ఇళ్లునిర్మించేందుకు అవసరమైన వాటినిగూర్చి తామిప్పుడు పరిశీలిస్తున్నామన్నారు. (స్వ. వి.)

క్రీడారంగం

నేషనల్ బాడ్మింటన్ ఫైనల్సుకు బొంబాయి

గ్వాలియర్, డిసెంబర్ 18:— ఈ వేళ బొంబాయి అంతర్ రాష్ట్ర బాడ్మింటన్ సెమీఫైనల్సులో మహారాష్ట్రను ఓడించి (3-0) ఫైనల్సులో ప్రవేశించింది. రెండవ సెమీఫైనల్సులో ఢిల్లీ ఇప్పటికి బెంగాల్ కన్నా ఒక్క గెలుపుతో ఎక్కువగా ఉన్నది (2-0).

నేషనల్ ఛాంపియన్‌షిప్ (వ్యక్తిగత) పోటీలలో అనుకున్న ప్రముఖులు ప్రత్యర్థులను ఓడించారు.

ఆంధ్రపై గుజరాత్ ఇన్నింగ్సు గెలుపు

మద్రాసు, డిసెంబరు 18: సౌత్ జోన్ యూనివర్శిటీల క్రికెట్ పోటీలో నేడు గుజరాత్ యూనివర్శిటీ ఆంధ్రను ఇన్నింగ్సుపైన 46 పరుగుల తేడాతో ఓడించింది. మొదటి ఇన్నింగ్సులో 107 పరుగుల తేడాతో రెండవ ఇన్నింగ్సును నిన్న ఆంధ్రజట్టు ప్రారంభించి 4 వికెట్లకు 28 పరుగులనే సాధించింది. ఈ వేళ ఆటను సాగించి మిగిలిన 6 వికెట్లనూ మరి 31 పరుగులకే పోగొట్టుకున్నది.

మొదటి ఇన్నింగ్సు: ఆంధ్ర 60; గుజరాత్ - (7 వికెట్లకు డిక్లేర్) 167.

రెండవ ఇన్నింగ్సు: ఆంధ్ర— జి. కె. వి. రాజు 0, మురళి 14, రామమూర్తి 8, రాజశేఖరం 8, నాగభూషణం (నాటవుట్) 17, రామానుజం 1, ...

గయానాసమస్య

నెహ్రూ స్పష్టీకరణ

గ్వాలియర్, డిసెంబర్ 17: గయానా సమస్య కామన్వెల్తు రాజ్యాలన్నిటికీ సంబంధించిన సమస్య కాదనీ, అందువల్ల దానిని కామన్వెల్తు దేశాలతో తాను ప్రతిపాదించదలచలేదనీ ప్రధాని నెహ్రూ నేడు స్టేట్స్ కౌన్సిల్‌లో ప్రకటించారు. ఒరిస్సా డెమాక్రటిక్ పార్టీ సభ్యుడు ఎస్. మహంతిగారి ప్రశ్నకు జవాబిస్తూ ఆయన ఈ విషయం తెలియజేశారు.

గయానాలో రాజ్యాంగం రద్దు చేసిన విషయమై బ్రిటన్ ఏర్పాటు చేసిన విచారణసంఘంలో ఒక భారతీయుణ్ణి కూడా చేర్చుకుంటామని ఇండియాను ప్రతిపాదన వచ్చినదన్న వార్తలను ఆయన ఖండించి, అటువంటి ప్రతిపాదనేమీ రాలేదన్నారు.

"ఇండియా వలస సామ్రాజ్య వాదాన్ని ప్రతిఘటిస్తున్నది కదా! అదీ కాక కామన్వెల్తులో సభ్యురాలు కదా! కాబట్టి ఆవిషయమై కామన్వెల్తు దేశాలతో ఏమయినా కదిలిస్తుందా" అని మహంతిగారు అడిగారు.

"మనం మన మధ్యవర్తిత్వాన్ని ఏవిధంగా ఉపయోగించగలమో తెలియదు. అదీ కాక కామన్వెల్తు దేశాలు పూర్తి స్వతంత్ర దేశాలుగానే ఒకదానితో ఒకటి వ్యవహరిస్తున్నవి. మనం కావాలంటే ఈ సమస్యను బ్రిటనుతో నే కదిలించవచ్చునే కాని, కామన్వెల్తు సమావేశంలో కదిలించవీలు లేదు. ఈ విషయాన్ని అక్కడ ఎత్తితే, ఇంక ఏ సంగతులయినా ..."

కొరియా పై దీనసమస్య: చర్చిల్ - భారత ప్రతినిధి సమాలోచన

గయానా శాసన సభ్యుని సోదా

విశాఖ హార్బరులో లాంచి ప్రమాదం

కొయలగూడెం హైస్కూల్ భవన నిర్మాణం

ఆర్థికమంత్రి విశ్వనాథంగారి శంకుస్థాపనోత్సవం: స్థానికప్రముఖుల వితరణ

ఏలూరు, డిసెంబరు 16: ఇచటికి 40 మైళ్ళలో ఉన్న కొయలగూడెంలో, నిర్మింపబడనున్న "శ్రీ గడా గిరటయ్య సెకండరీ స్కూలు" భవన శంకుస్థాపన చేసే నిమిత్తం ఆంధ్రరాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఈ ఉదయం మెయిల్లో యిక్కడకు వచ్చారు. స్టేషనువద్ద మంత్రిగారికి శ్రీ జి. వెంకటస్వామినాయుడు (జిల్లాకలెక్టరు) శ్రీ ఎస్. పి. పాత్రూర్, (జిల్లాపోలీస్ సూపరింటెండెంటు) శ్రీ కె. బి. కృష్ణారావు, (జిల్లాజడ్జీ) శ్రీ పి. కె. నరసింహాశెట్టియార్ (అడిషనల్ జిల్లాజడ్జి) ...

రాష్ట్ర విభజనానంతరం మనరాష్ట్రం పోగొట్టుకొనినా, వారు ఉత్సాహంతో ఈ కృషి చేయడం ప్రశంసనీయమని, నూతనాంధ్ర రాష్ట్రంలో ప్రతివకరూ అదే ఉత్సాహంతో నిస్వార్థంగా ...

పోలవరం బాలికా వసతి గృహం తరఫున శ్రీమతి అచ్యుతి రామమ్మగారు కూడా ఒక విజ్ఞప్తి అందజేశారు.

'ఆంధ్రలో స్వేచ్ఛగా రైతులు ధాన్యం రవాణా చేయవచ్చు'

అదనంగా సేకరించే ధాన్యాన్ని తరుగు రాష్ట్రాలకు ఎగుమతిచేస్తామని ప్రకాశంగారి వివరణ

కర్నూలు, డిసెంబరు 18: ఆంధ్ర జిల్లాలలో, ప్రభుత్వం తమ ఏజెంట్ల ద్వారా సేకరించే మిగులు బియ్యంలో లక్ష టన్నులు ఆంధ్రప్రభుత్వం మద్రాసుప్రభుత్వానికిస్తే, మరో లక్ష టన్నులు టెండర్లద్వారా మద్రాసు రాష్ట్ర వర్తకులకున్నూ, యింకో లక్ష టన్నులు తిరువాన్కూరు - కొచ్చిన్ రాష్ట్రానికి విక్రయిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు ఆంధ్రప్రభుత్వ నూతన ఆహారవిధానాన్ని వివరిస్తూ నేడొక ప్రకటన చేశారు.

ఈ 3 లక్షల టన్నులుగాక యింకా అదనంగా ధాన్యం సేకరించగలిగితే, ఆ ధాన్యాన్ని కేంద్రప్రభుత్వం ...

అందుకనే ఆంధ్రరాష్ట్రంలోని మిగులు జిల్లాలలో ధాన్యసేకరణ ఏజెంట్లను నియమించ నిశ్చయించింది. వీరు మిగులుధాన్యాన్ని అమ్మదలచిన రైతులవద్ద నుండి ప్రభుత్వం నిర్ణయించిన ధరల (యీ ధరలు నిన్నటి పత్రికలో ప్రకటింపబడినవి.)కు కొంటారు. ఈ విధంగా సేకరింపబడిన ధాన్యం యావత్తు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయబడుతుంది.

మద్రాసు రాష్ట్ర ప్రభుత్వానికి లక్ష టన్నులు, టెండర్లద్వారా మద్రాసు వర్తకులకు లక్ష టన్నులు, తిరువాన్కూరు-కొచ్చిన్ రాష్ట్రానికి లక్ష టన్నులు బియ్యం విక్రయించగా ...

ఆంధ్రలో అదనంగా ఇరిగేషన్ శాఖ డివిజన్లు

ఏర్పరచడం అవసరంగాకగూడదట

ప్రత్యేక వివాహాల బిల్లు

సెలెక్టుకమిటీలో చేరడానికి ప్రజాసభ నిర్ణయం

బొంబాయిలో బియ్యం రేషను హెచ్చింపు

కేంద్రంనుంచి అధిక సప్లయి

బొంబాయి, డిశంబరు 18: 1954 ఫిబ్రవరి 1 నుంచి బొంబాయి రాష్ట్రంలో బియ్యపు రేషను హెచ్చిస్తానని రాష్ట్ర ఆహారశాఖ మంత్రి శ్రీ చ్యవన్ ఈ వేళ ప్రకటించారు.

బొంబాయి నగరంలో తలకు 4 ఔన్సులనుంచి 6 ఔన్సులకున్నూ తక్కిన స్థలాల్లో 100 కి 50 వంతులు మించకుండాను హెచ్చిస్తారు.

'1954 సం॥ అక్టోబరుతో అంతమయ్యే వర్తమాన సంవత్సరానికి 2,50,000 టన్నుల బియ్యం సరఫరా చేయ భారత ప్రభుత్వం అంగీకరించింది. అనగా గత సంవత్సరం సరఫరా చేసిన బియ్యంకంటె 75 వేల టన్నులు అధికంగా సప్లయిచేయ కేంద్రం అంగీకరించింది' అని శ్రీ చ్యవన్ పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

బొంబాయి రాష్ట్రంలో వర్తమాన సంవత్సరపు బియ్యం సేకరణ దాదాపు 1,80,000 టన్నులుగా వుంటుందని ఆయన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ...

బియ్యంధర తగ్గుదల

ఆహారశాఖ ఉపమంత్రి ప్రకటన

కొత్తపార్లమెంటరీ కార్యదర్శుల ప్రమాణ స్వీకారం

ఆంధ్రరాష్ట్రంలో మద్యనిషేధం

మంత్రివర్గం పరిశీలించి నిర్ణయిస్తుందని ముఖ్యమంత్రి ప్రకటన

పిఠాపురం, డిసెంబరు 17: మద్యనిషేధం విషయం ఆంధ్రరాష్ట్రమంత్రివర్గం పరిశీలించిన తరువాత, సభ్యుల ఆమోదముతో ప్రభుత్వం ఒక బిల్లుం తయారుచేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు నేటి సాయంకాలం తునిసభలో ప్రసంగిస్తూ అన్నారు.

విశాఖజిల్లా పర్యటన ముగించుకొని ప్రకాశంపంతులుగారు నేట సాయంకాలం తుని వచ్చారు. శాసనసభ్యులు శ్రీ కృష్ణంరాజు, సూర్యనారాయణరాజు, పద్మాలు, రామభద్రరాజు, కృష్ణారావు ప్రభృతులూ, జిల్లా కలెక్టరు సాంబమూర్తి, అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఖాన్ ప్రభృతి అధికారులూ, స్థానిక పంచాయతీబోర్డు అధ్యక్షుడు శ్రీ రాజబాబు, ...

అమరజీవి శ్రీరాములుకు ఊరూరా జోహార్లు

వినయాశ్రమ సభలో స్వామి సీతారాం ఉద్బోధ

వినయాశ్రమం, డిసెంబరు 15: "ఆంధ్ర రాష్ట్రాన్ని సర్వోదయ రాష్ట్రంగా మార్చడమే శ్రీ పొట్టి శ్రీరాములుగారి స్మారక చిహ్నం. వారి ఆత్మార్పణతో లభించిన ఆంధ్రరాష్ట్రాన్ని ఈ లక్ష్యం వైపు నడిపించుటకు కృషి చేద్దాం" అని శ్రీస్వామి సీతారాం ఈ సాయంత్రం జరిగిన శ్రీ రాములుగారి వర్ధంతి సభలో ప్రసంగిస్తూ ఆంధ్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మధ్యాహ్నం ధర్మయాజంవద్ద మహాత్రయజ్ఞం జరిగింది మొత్తం 26½ చిలపలమాలు వడికారు. సాయంత్రం శ్రీగంగరాజు రఘునాథరావు గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. అధ్యక్షులు ప్రసంగిస్తూ స్వామి సీతారాం ప్రభృతులు రాష్ట్ర అవతరణకు చేసిన కృషిని వివరించారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుగారి ప్రాణాహుతిఫలితంగా యేర్పడిన రాష్ట్రమును అందరు కలసి అభివృద్ధి చేయాలని కోరారు.

స్వామి సీతారాం ప్రసంగిస్తూ యిలా అన్నారు.

"రాష్ట్రంలో దేశభక్తుడు వసువులు లేడారు. వీరులో చాలు ప్రథములు. శ్రీ రాములుగారి అహుతితో రాష్ట్రావతరణమైనది. మాలిన రాష్ట్రంలో సమానత్వము పాటించబడాలి. గ్రామరాజ్యం యేర్పడాలి. వికేంద్రీకరణ సిద్ధాంతం అవసరం. ..."

రామకృష్ణారావుగారు వందనాలర్పించారు.

గిద్దలూరు

శ్రీ పరమేశ్వరి విజ్ఞానమందిరంలో అమరజీవి వర్ధంతిసభ శ్రీ పిడతల రంగారెడ్డిగారి అధ్యక్షతన జరుపబడెను. ప్రథమంలో శ్రీరాములుగారి పటమును వసు కర్పూరహారతులిచ్చి వారి ఆత్మశాంతికై ప్రార్థనలు జరుపబడినవి. పిదప అధ్యక్షులు శ్రీరాములుగారి జీవిత విశేషాలు వివరిస్తూ వారి ఆశయసాధనకు ముక్కోటి ప్రజానీకం కదలాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ పి. సత్యనారాయణ, పి. వెంకటసుబ్బయ్య, జె. రామసుబ్బయ్య, స్వామినాయుడు గార్లు ప్రసంగించారు.

గంటవరము

కెల్లూరుజిల్లా కోవూరుతాలూకా గంటవరము గ్రామములో నిమ్నజాతి పాఠశాల విద్యార్థులు ఈదినము కీర్తిశేషులయిన పొట్టి శ్రీరాములుగారి వర్ధంతిని అతి వైభవముగ జరిపారు.

విద్యార్థులు అత్యుత్సాహముతో ధాన్య సహాయమును, ధనసహాయమును చేశారు. సుమారు 150 మందికి బీదలకు సంతృప్తిగ అన్నదానమును చేశారు. సాయంకాలము సుమారు 5 గంటలకు శ్రీ పొట్టి శ్రీరాములుగారి పటమును దివ్య సుగంధపుష్పాలతో అలంకరించి మేళతాళములతో గ్రామమునందు ఊరేగింపు జరిపారు.

...

టైపురైటింగు పరీక్షఫలితాలు

మద్రాసు, డిసెంబరు 18: ఆంధ్ర రాష్ట్రంలో మొన్న అక్టోబరు నెలయందు జరిగిన టైపురైటింగు పరీక్షలలో దిగువ నంబర్లవారు ఉత్తీర్ణులైనారు. ఇకను వీరందరూ జనవరి 18 తేదీనుంచి 21వ తేదీదాకా జరుగనున్న మౌఖిక, ప్రయోగ పరీక్షలకు కూడా హాజరై పరీక్ష పూర్తిచేసుకోవలసి యున్నది:

టైపురైటింగు (ఇంగ్లీషు) లోయరుగ్రేడు

బరంపురం: 12 13 14 16 18 19 21 23 25 32 39 40 41 42 44 46 47 48.

శ్రీకాకుళం: 54 71 79 81 89 91-ఎ.

విశాఖపట్టణం: 95 102 10 18 20 24 28 29 31 33 34 37 41 42 46 48 63 64 66 68 70 71 79 86 88 95 96 98 99 201 6 11 12 17 37 39 40 41 48 49 72 73 77 78 79 89 91 321 25 33 37 40.

కాకినాడ: 358 60 61 62 69 73 78 74 79 81 84 86 416 18 20 21 28 32 34 65 67 68 69 71 73 74 76 77 78 80 85 502 5 15 22 24 ...

... 75 76 82 86 86 89 90 91 92 97 98 1000 1 2 3 17 28 29.

బందరు: 1040 42 52 53 55 57 58 60 61 65 89 91 92 95 96 98 1101 3 5 7 9 10 13 14 15 27 34 41 42 43 45 48 50 52 56 65 91 92 94 96 1204 8 19 26 27

విజయవాడ: 1241 55 61 62 65 69 73 74 76 79 96 99 1303 08 10 11 12 13 14 29 31 32 37 38 40 43 44 45 46 47 48 49 53 54 55 56 58 62 98 1401 05 06 07 11 14 33 49 50 55 59 60 75-A 81 82 84 93 94-B 94-F 95 95-B 95-C 95-G 95-I 96-B 96-D 96-G 97-E 97-F 97-K 97-M 67-P.

బాపట్ల: 1915 18 19 20 26 30 43 45 47 53 54 57 58 59 61 67 68 85.

గుంటూరు: 1598 1604 05 07 08 09 10 12 14 17 18 19 20 21 25 28 29 36 57 64 65 69 70 74 75 76 77 78 79 84 85 99 1702 04 14 15 18 20 21 29 36 60 62 63 65 66 71 72 73 74 75 76 77 79 80 81 82 83 84 85 87 88 1811 12 28 34 36.

నెల్లూరు: 1850 51 55 56 58 59 60 66 67 68 69 70 72 73 76 77 80 83 87 89 1908 04 06 07 08 ...

...

గుంటూరు :- 1767 మాత్రమే.

నెల్లూరు :- 1944 మాత్రమే.

తెలుగు టైపురైటింగు హైయర్

కాకినాడ :- 406 454 456

రాజమహేంద్రవరం :- 742 మాత్రమే.

నెల్లూరు :- 911 956 957 958.

బందరు :- 1083 1166.

విజయవాడ :- 1283 1291 మాత్రమే.

గుంటూరు :- 1738 మాత్రమే

మదరాసు ధరలు

మదరాసు, డిసెంబరు 19:

బంగారు-వెండి వెటిషువ్యాపారం

1 గంటకు పవరను 1-కి ఎక్స్ఛేంజీ		
సెల్సుటాక్సుతో సహా	రు.	56-12-0
పిట్ల బంగారు తులం	రు.	82-8-0
మామూలు బంగారు	రు.	81-0-0
సీమవెండి తులం100 కి రెడి		158-0-0
చిల్లర ధర	రు.	1-9-0

వేరుశనగ:

(531 పౌ॥ 1-కి ఎక్స్పోర్టు గిడ్డంగుల పెంపిన - సేల్సుటాక్సుతో సహా) రు. 151-0-0-154

వేరుశెనగనూనె ఎక్స్ పిల్లర్		
(600పౌ.) రెడీ చిల్లరధర	రు.	295-0-0
కొంకాయనూనె (37½ పౌనులు గల)		
అంబుమార్కు	రు.	33-0-9
ఎం.ఎస్. బ్రాండ్ డబ్బా		33-0-9
రాజా బ్రాండ్	రు.	32-8-9

ఆముదం

500 పౌనులు గల బారువ ఒకటికి		
తిరుపత్తూరు	రు.	270-0-0
వేలూరు జూపిటర్ బ్రాండ్ 37½ పౌ.		21-0-9

బొంబాయి మార్కెట్

బొంబాయి, డిసెంబరు 19: ఇవాళ బొంబాయి మార్కెట్ ధరలు ఈ విధంగా వున్నవి.

వెండి (100 తు.)	151-2-0
బంగారం (1 తు.)	81-9-0
సావరిన్	56-8-0
కలకత్తా ధరలు : —	150-5-0


81-4-0 సావరిన్ 56-14-0.

హైద్రాబాద్ మార్కెట్ ధరలు

(సప్లయిదారు సుబ్బా బుచ్చయ్య గారి పంకలేఖనం.)

హైద్రాబాద్, డిసెంబరు 19:

బంగారం తు. 1-కి	80-9-0
వెండి 100 తు.	149-2-0
పసుపుపల్లా	105-127-0-0
పెసలు	33-2-0-37-0-0
కందులు	38-0-0-41-0-0
మినుములు	37-0-0-40-13-0
లంకలు	41-8-0-42-0-0
ఉలవలు	22-8-0-23
కందిపప్పు పెద్దది	50-0-0-52
కందిపప్పు చిన్నది	44-0-0
పెసరపప్పు	48-50
వేరుశెనగపప్పు	71-0-0
మినప పప్పు	55-57
...	56-10-0
చింతపండు	105-0-0-165-0-0
మిర్చి	170-0-0-300-0-0
కుసుములు	48-51-8-0
...	6-0-0-7-8-0





వర్షపాతం: ఉల్కాపాతం

ఆస్ట్రేలియా శాస్త్రజ్ఞుని కొత్త సిద్ధాంతం

ప్రధాని నెహ్రూకు మహమ్మదాలీ లేఖ

శ్రీకాకుళం జిల్లా కృషిక్ పార్టీ

అడ్‌హాక్ కమిటీ నియామకం

మద్రాస్ పరిపాలనలో ఆంధ్రులభాగస్వామ్యం

ఆంధ్ర కేంద్ర భూమి తనఖా బ్యాంకు

మద్రాసు ప్రభుత్వ వైఖరి

విశాలాంధ్ర లక్ష్యసిద్ధికి మైసూరు ఆంధ్రుల కృషి

ముల్లా గోవింద రెడ్డిగారి అధ్యక్షతన చింతామణిలో సమ్మేళనం: ప్రత్యేక కార్యవర్గం ఏర్పాటు

చింతామణి, డిసెం 15: మైసూరు రాష్ట్ర విశాలాంధ్ర సమ్మేళనం ఇవాళ మధ్యాహ్నం చింతామణిలో తాలూకా రైతుసంఘం కార్యాలయంలో మైసూరు శాసనసభ్యులున్ను, పి యస్ పి నాయకులున్ను, విశాలాంధ్ర సభ ఉపాధ్యక్షులున్ను అయిన ముల్లా గోవింద రెడ్డిగారి అధ్యక్షతను జరిగింది.

హోషిమిన్ సూచన కమ్యూనిస్టు ఎత్తేనట

మలయా బ్రిటిష్ పాలకుని అభిప్రాయం

బాంకాక్, డిసెంబర్ 18: ఇండో చైనాలో పీస్కొలు చేసున్న రాజీసూచనలు కమ్యూనిస్టుల ఎత్తుగడేనా కావచ్చని మలయా బ్రిటిష్ కమిషనర్ జనరల్ మాల్కం మక్డొనల్డ్ ఇక్కడ ఆరోపించారు.

క్రిస్మస్‌నాడు యుద్ధ ఖైదీల విడుదల

భారతీయ నాయకుని నిర్ణయం

సూయజ్ సమస్యపై తిరిగి చర్చలు

మనదేశంలో విశ్వ విద్యాలయ విద్య

జాతీయ రక్షణకు ప్రజల సన్నాహం

కమ్యూనిస్టు నాయకుని సూచన

అహమదాబాద్, డిసెంబర్ 19: దేశరక్షణకు భారతప్రజలను సన్నాహపరిచేవిధంగం భారతప్రభుత్వం తన అంతరంగిక, విదేశాంగ విధానాలను మార్చుకోటం అవసరమని పార్లమెంటులో కమ్యూనిస్టు నాయకుడు ఎ. కె. గోపాలన్ ... విలేఖరితో మాట్లాడుతూ సూచించారు.

ప్రభుత్వానికి ఆయన ఈ సూచనలు చేశారు:

(1) రాష్ట్రాలను భాషాప్రాతిపదికపై పునర్వ్యవస్థీకరణం చేస్తామని విస్పష్టంగా ప్రకటించి ప్రజల్లో అసంతృప్తిని తొలగించాలి.

(2) పరిశ్రమల్లో విదేశీయుల ప్రాబల్యం, పోటీలేకుండా జాతీయావసరాలను గట్టిగా కాపాడాలి.

(3) భూస్వాములకు పరిహారం ఇవ్వకుండా భూసంస్కరణలు గట్టిగా అమలుజరిపి, రైతులమీద పన్నులు తగ్గించి, తద్వారా ప్రజల్లో అధిక సంఖ్యాకుల కొనుగోలు శక్తిని పెంచాలి.

తూర్పు బెంగాలుకు పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి

కాంగ్రెసు పార్టీ సమితి

బొంబాయి రాష్ట్రంలో అమ్మకాల పన్ను

నాగపూరువద్ద విమాన ప్రమాదం

రిజర్వుబ్యాంకు చట్ట సవరణ బిల్లు

గోదావరి ప్రాజెక్టుల పరిశీలన

జమీందారీ అడవులపై రైతుల హక్కులు

మంత్రుల జీతాలబిల్లు: గవర్నరు వైఖరి

నందికొండ ప్రాజెక్టు

రేడియో

సోమవారం, డిశంబర్ 21 తేదీ

ఐరిష్ గ్రాండ్ స్వీపు

దక్షిణ రైల్వే

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ మార్గశిర శు॥ పూర్ణిమ 1953 సం॥ డిశెంబరు 20 ఆదివారం
ఆ॥ పూర్ణిమ సా 5-15 మృగ సా 7-57 వర్జ్యం లే 4-11 ల 5-45 కు.
బ॥ ప్రథమ డిశెంబరు 21 సోమవారం సో॥ ప్రథమ సా 4-8 ఆర్ద్ర సా 7-28 వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన నరవర
యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవిసేయకునికి పరాయణము
పరమధర్మపథములకెల్లన్. (మహాభారతము)

శ్రీ విజయ సం॥ మార్గశిర శు॥ పూర్ణిమ
ఆదివారం

ప్లానింగ్ కమిషను ఆదేశం

ప్రథమ పంచవర్ష ప్రణాళిక కాలం ముగిసేలోపున కృష్ణానదిపై ఒక ప్రాజెక్టును ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది. కృష్ణానదిపై మూడు ప్రాజెక్టుల నిర్మాణానికి అవకాశం వుంది. సిద్ధేశ్వరం, పులిచింతల, నందికొండలలో ఏ ప్రాజెక్టును ముందు ప్రారంభించాలనే విషయమై తగాదాలు బయల్దేరి వుండకపోయినట్లయితే క్రిందటి సంవత్సరమె కృష్ణానదీ జలవినియోగానికి ఒక ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమం ప్రారంభమై వుండేది. అవిభక్త మదరాసు రాష్ట్ర ప్రభుత్వ శల్య సారథ్యంవల్ల, ఆంధ్రుల విపరీత రాజకీయ చైతన్యంవల్ల కృష్ణా ప్రాజెక్టు నిర్మాణంపై ప్లానింగ్ కమిషను నిర్ణయం చేసి రెండు సంవత్సరాలైనా, కృష్ణపై మూడు ప్రాజెక్టుల నిర్మాణానికి అవకాశం వున్నా, ఒక్క ప్రాజెక్టుకైనా "పునాదిరాయి" వేయడం కూడా జరుగలేదు.

ప్రారంభంలో కృష్ణా-పెన్నారు ప్రాజెక్టుకూ పులిచింతల ప్రాజెక్టుకు 'పోటీ' ఏర్పడింది. తర్వాత సిద్ధేశ్వరం, నందికొండల మధ్య పోటీ వచ్చింది. వీటన్నింట్నీ సమన్వయంచేసి, ఎక్కువ ప్రయోజనకరంగా వుండగల ప్రాజెక్టు ఏదో నిర్ధారణచేయవలసిందిగా ప్లానింగ్ కమిషన్ ఖోస్లా ప్రభృతులను కోరింది. ఖోస్లా కమిటీవారు రెండు వారాలు సమగ్రవిచారణ జరిపారు. వివిధ ప్రాజెక్టులపై ఆయా ప్రాంతాల ప్రజల ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రాజెక్టుల స్థలాలను చూచారు. మద్రాసు హైదరాబాదు ప్రభుత్వాల అధికారులతో కృష్ణాలోయ అభివృద్ధి స్కీము లన్నిట్నీ గురించి చర్చించారు. విచారణను ముగించిన అనంతరం ఖోస్లాకమిటీవారు ఇటు ఆంధ్ర రాష్ట్రానికి, అటు హైదరాబాదు రాష్ట్రానికి అత్యంత లాభదాయకంగా వుంటుందని ప్రథమ పంచవర్ష ప్రణాళికకు [illegible] 'ఆహారధాన్య సమృద్ధి సిద్ధింపగలదని నంది కొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని సూచించారు. నందికొండ ప్రాజెక్టు విషయమై హైదరాబాదు ప్రభుత్వం [illegible] ఖోస్లాకమిటీవారు ఆ ప్రాజెక్టు [illegible] హైదరాబాదు, ఆంధ్ర రాష్ట్రాలు రెండింటికీ ఉపయోగపడే విధంగా పెంచాలనీ, ఆ దృష్టితో హైదరాబాదు ప్రభుత్వం తిరిగి ప్రాజెక్టును దర్యాప్తు చేయించాలని సూచించి వుండకపోతే, హైదరాబాదు ప్రభుత్వం ఈ పరికి ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించివుండేది.

ఆంధ్ర రాష్ట్రంలో రాష్ట్ర నిర్మాణ కార్యక్రమం మొదలు రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమం వరకు, ప్రతి కార్యక్రమానికి రాజకీయాలు అడ్డు వస్తున్నవి. కనుకనే ఇంతవరకు మన రాష్ట్రంలో పంచవర్ష ప్రణాళిక క్రింద ఒక్క ప్రాజెక్టు నిర్మాణమూ ప్రారంభం కాలేదు. ధనాభావం లేకపోతే వంశధారా ప్రాజెక్టు మొదలు సిద్ధేశ్వరం ప్రాజెక్టు వరకు అన్ని ప్రాజెక్టులను ఏక కాలంలో ప్రారంభించాలని ఆంధ్ర ప్రభుత్వం సంకల్పిస్తున్నది. కాని మన రాష్ట్రానికి వున్నదే డబ్బుకొరత. కనుక రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత తక్కువ వ్యయంతో సాధ్యమైనంత ఎక్కువ ప్రయోజనాన్ని సమకూర్చ గల ప్రాజెక్టును ప్రారంభించవలసి వుంటుంది.

రాష్ట్ర పబ్లిక్ వర్క్సు మంత్రిగారికి కొన్ని ప్రాజెక్టుల విషయంలో ఎక్కువ శ్రద్ధాసక్తులువున్నా, ఏ ప్రాజెక్టుమీదా ప్రత్యేకాభిమానం వున్నట్లు లేదు. వారుసందికొండ సిద్ధేశ్వరం ప్రాజెక్టులు రెంటినీ, ఏమాత్రం అవకాశం వున్నా ఒకేసారి ప్రారంభించాలని అంటూవచ్చారు, ఇప్పుడు ప్లానింగ్ కమిషన్‌వారు నందికొండ ప్రాజెక్టునే పంచవర్ష ప్రణాళికలో చేర్చడానికి నిశ్చయించారు. ఆంధ్ర, హైదరాబాదు ప్రభుత్వాలు జాయింటుగా దర్యాప్తుజరిపి నివేదికను పంపమని ఆ రెండు ప్రభుత్వాలను ప్లానింగ్ కమిషను ఆదేశించింది. విశాలాంధ్రలో అచంచల విశ్వాసం గల శ్రీ సంజీవరెడ్డిగారు ప్లానింగ్ కమిషన్ సూచనను ఆమోదించి ఈదర్యాప్తు కార్యక్రమమును అతిశీఘ్రంగా ముగించగలరనే మా విశ్వాసం. వారింతవరకు నందికొండ ప్రాజెక్టుకు ప్రాతికూల్యాన్ని చూపలేదు. నందికొండ ప్రాజెక్టువల్ల సేద్యానికవసరమైన నీరు లభించడమే గాక, రాష్ట్ర సర్వతోముఖ అభివృద్ధికి అవసరమైన విద్యుచ్ఛక్తికూడా లభిస్తుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించినందువల్ల సిద్ధేశ్వరం ప్రాజెక్టు వెనుకబడవలసిన అవసరంగాని, వెనుకబడే ప్రమాదం గాని లేదు. ఖోస్లాకమిటీ సూచనలను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం నందికొండ ప్రాజెక్టులో నిమిత్తంలేకనే కడప-కర్నూలుకాలవను లోతుచేసే కార్యక్రమాన్ని ప్రారంభించవచ్చును. సుంకేసుల ఆనకట్ట 'మరమ్మతు,' దానువల్లనేయ [illegible] దం గురించి వెంటనేదర్యాప్తు పనిని ప్రారంభింపవచ్చును.

ఈ సంవత్సరం పంటలంచనాలను బట్టి చూచినచో ఆహార సమస్య పరిష్కారమై పోయిందని భావింపరాదు. ఆహార ధాన్యోత్పత్తిని అధికం చేయవలసిన అవసరం ఇంకావుంది. అటు ఆహార ధాన్యోత్పత్తిని అధికంచేయడానికి, ఇటు పరిశ్రమలు ప్రారంభించడానికి తోడ్పడగల నందికొండ ప్రాజెక్టు విషయమై రాష్ట్ర పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ప్లానింగ్ కమిషన్ సూచనను అంగీకరించి [illegible]

ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి చేసే విధానం

ప్రభుత్వ, ప్రతిపక్ష విధానాలవివరణ: విశాఖసభలో శ్రీ సంజీవరెడ్డి, శ్రీ నాగిరెడ్డిగారల ప్రసంగం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, డిసెంబర్ 18: ఆంధ్ర విశ్వకళాపరిషత్తు అధ్వర్యాన ఏర్పాటైన ఆంధ్ర అభ్యుదయ సభలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు, ఆంధ్రరాష్ట్రాభివృద్ధి విషయంలో, ప్రభుత్వ విధానమును, ప్రతిపక్ష ఉద్దేశ్యమును వివరించారు.

"ఏ విధంగా రాష్ట్రమును స్వయం పోషక మొనర్చి, అభివృద్ధి పరచాలనే విషయంలో ప్రభుత్వమునకు, ప్రతిపక్షీయులకు అభిప్రాయభేదాలనేకం ఉన్నవి. ఒక రాజ్యాంగ వ్యవస్థను యేర్పాటు చేసుకొని దాని ప్రకారం నడచుకొనే ప్రభుత్వం ఉన్నప్పుడు, నియంతృత్వ ప్రభుత్వమున్న దేశంలో మాదిరిగా గాక, అభివృద్ధి మెల్లగా సమకూరుతుంది. ఆంధ్ర రాష్ట్రమునంతా ఒక అభివృద్ధి ప్రణాళిక క్రిందకు తేవాలి. కొన్ని ప్రాజెక్టులు నష్ట దాయకమైనా పగటున ఎంతలాభం వస్తుంది అన్న అంచనాలో ప్రాజెక్టులు నిర్మించాలి" అని సంజీవరెడ్డిగారన్నారు. దేశంలో ముడి పదార్థము లన్నీ పరిశ్రమలకు వినియోగపడేట్లు చూడాలనీకూడా వారన్నారు.

శ్రీ నాగిరెడ్డిగారు, దేశంలో పరిశ్రమలకు కావలసిన పెట్టుబడిద్రవ్యం లభించాలంటే ప్రతివ్యక్తి జీవనప్రమాణం కొనుగోలుశక్తి అభివృద్ధి కావాలన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న వ్యవసాయ పద్ధతిని రద్దుచేయాలని, ఆర్థిక సౌభాగ్యానికి అవసరమైనవాతావరణం కల్పించాలని, ప్రస్తుతపు సాంఘిక ఆర్థిక, సాంస్కృతిక విధానాలు పూర్తిగా మారితే గాని దేశానికి మోక్షం లేదని అన్నారు. ఈ సభకు విశ్వకళాపరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ వి. ఎస్. కృష్ణగారు, రిజిస్ట్రార్ జి. గోపాలస్వామిగారు, ఇతర అధ్యాపకులు, హాజరైనారు.

శ్రీ సంజీవరెడ్డిగారు సభను ప్రారంభిస్తు, యిలా ప్రసంగించారు.

"ప్రభుత్వసభ్యులు, ప్రతిపక్ష సభ్యులు కూడా, దేశాన్ని ఎలా సౌభాగ్యవంతం చేయాలనే ఆలోచిస్తుంటారు. మనరాష్ట్రంలో కూడా యింతే. అయితే రాష్ట్రాన్ని స్వయం పోషక మొనర్చి, ఏవిధంగా అభివృద్ధి చేయాలనడంలో ఏమార్గాలు అనుసరించాలనే విషయంపై ప్రభుత్వానికి, ప్రతిపక్షసభ్యులకు అభిప్రాయభేదాలనేకం ఉన్నవి.

ఏ రాష్ట్రమైనా ఆర్థికంగా సౌభాగ్యవంతం కావాలంటే, అది, వ్యవసాయము, పరిశ్రమలు మొదలగు వాటిపై ఆధారపడిఉన్నది. మన రాష్ట్రం, ఆర్థికసంపదను పెంపొందించగల పరిశ్రమలేవీ ప్రస్తుతం లేవు. పన్నులు ఎక్కువచేయడంద్వారా, ప్రభుత్వ ఆర్థికస్థితి బాగుపరచవచ్చు. ప్రస్తుతప్రభుత్వం, రాజ్యాంగచట్టబద్ధమై వ్యవహరించేప్రభుత్వము. మన రాజ్యాంగ చట్టంప్రకారం, జమీందారీలు స్వాధీనపరచుకొంటే, జమీందారులకు పరిహారమివ్వవలసిఉన్నది. ప్రతిపక్షీయులు పరిహారమివ్వవలసిన అవసరంలేదంటారు.

నియంతృత్వ విధానాలతో దేశాన్ని పరిపాలించాలనే వాదాన్ని నేను అంగీకరించలేను. ప్రజాస్వామ్య పద్ధతులపై, దేశంఅభివృద్ధి కాగలదని విశ్వాసం. నియంతృత్వ విధానంలో అభివృద్ధి త్వరగా సాధ్యమైనా, అది చిరకాలం మనలేదు.

ఆంధ్రరాష్ట్రం బాగుపడాలనే విషయంలో అభిప్రాయం భేదంలేదు. ఉన్న అభిప్రాయభేద మల్లా మార్గాలలోనే. మనది ప్రజాస్వామ్య ప్రభుత్వం గనుక యీ అభివృద్ధి మెల్లిగా సమకూరుతుంది.

ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన అచిరకాలంలోనే, ప్రభుత్వం, ఆహార మండలాల పద్ధతి రద్దు చేసివేసింది. ఇందువల్ల ప్రభుత్వమునకు ప్రజలకున్నూ లక్షల రూపాయలు ఆదా. ఆహార మండలాలు రద్దుచేసినా, ధాన్యంధరలు పడిపోయి రైతుకు దెబ్బతినకుండా ప్రభుత్వం బాధ్యతవహించి, నిర్ణీతధరకు ధాన్యం కొనే కొనుగోలు నిర్ణయించింది. మన రాష్ట్రాభివృద్ధికి పరిశ్రమాభివృద్ధికి నీటి వసతుల నిర్మాణం అవసరం. దేశంలో ముడిపదార్థాలన్నీ [illegible]

ప్రత్యేకశ్రద్ధ వహించి, వచ్చే ఆర్థిక సంవత్సరంలో నిర్మాణ కార్యక్రమం ప్రారంభించడానికి అవసరమైన ప్రాథమిక పనులన్నీ [illegible] పూర్తిచేయగలరని ఆశిస్తున్నాము.

పరిశ్రమలకు వినియోగపడేట్లు చూడాలి. పరిశ్రమలు పెరిగితే, యిది పెట్టుబడిదారీ విధానమని ప్రతిపక్షులు విమర్శిస్తారు. నిజానికి మన రాష్ట్రంలో యిప్పుడు పెట్టుబడిదారు అనేవాడు లేకపోలేదు. ఇకవ్యవసాయాభివృద్ధి. ఆంధ్రరాష్ట్రము నంతా ఒక అభివృద్ధి ప్రణాళిక క్రింద తీసుకొని, ఉమ్మడిగా ప్రాజెక్టులను నిర్మించుకోవాలి. ఈ ప్రాజెక్టులలో కొన్నిటపై నష్టం వచ్చినా, ఆనష్టాన్ని ఇతర ప్రాజెక్టులపై వచ్చే లాభంతో పూడ్చుకొనవచ్చును. పగటున ఎంతలాభం వస్తుందన్న అంచనాలో ప్రాజెక్టులు కట్టుకోవాలి"

తరువాత నాగిరెడ్డిగారు ప్రసంగిస్తు యిలా అన్నారు.

భారత దేశానికి స్వరాజ్యం వచ్చింది. స్వరాజ్యం వచ్చినందున మనకు యింతవరకు ప్రాప్తించిన లాభమేమిటి? మనకు ఉన్న పరిశ్రమలే కొద్ది. ఆ కొద్ది పరిశ్రమలు స్తంభించిపోయాయి. వ్యాపారం పడిపోయింది. భవిష్యత్తు అంతా అంధకారబంధురంగా ఉన్నది. విద్యార్థులు తాము నేర్చుకొన్న విజ్ఞానంతో, యీ పరిస్థితిని తెలుసుకొనలేకపోతే అవిజ్ఞానము, విజ్ఞానమే కాదు. దేశంలో యిప్పటి పరిస్థితికి కారణమైన మార్గాలనే యికముందు గూడా అనుసరిస్తే ఏమి జరుగుతుంది.

ఈ రోజున ఆహమ్మదాబాదులో, కొన్నూరులలో తయారైన బట్టలకు మార్కెటు లేదు. జనపనార ధర పడిపోవడంవల్ల రైతులు నాశనమైనారు. అనంతపురం జిల్లాలో వేరుశెనగ పంటలు దెబ్బతిన్నవి. గుంటూరులో పొగాకు రైతులు నష్టానికి గురియైనారు. ఈ పరిస్థితికి ఏవికారణలో వాటిని గ్రహించి తన్నివారణకు కృషి చేయకపోతే 100 సం॥ రాల తరువాతకూడా దేశం యిలాగే ఉంటుంది. పరిశ్రమలు పెంపొందాలంటే పెట్టుబడి ద్రవ్యం కావాలి, ప్రతివ్యక్తి కొనుగోలుశక్తి, జీవనప్రమాణం పెరిగితేనే దేశంలో పెట్టుబడి ద్రవ్యం సమకూరుతుంది. విదేశీ పెట్టుబడివల్ల నష్టాలు గ్రహించి స్వదేశీ పెట్టుబడులు ఉత్పన్నమయ్యే మార్గాలు ఆలోచించాలి.

ప్రస్తుతం మనరాష్ట్రంలో ఉన్న వ్యవసాయపద్ధతి రద్దుకావాలి. దున్నేవాడు, భూస్వామి, అనే భేదం అంతరించాలి. నిరుద్యోగ నిర్మూలనకు అవసరమైన వాతావరణం కల్పించాలి. దేశంలో ప్రతి మానవుడిలోనూ ఒక భీరుత్వం యేర్పడింది. ఆభీరుత్వం పోవాలి. పురోగమనమునకు ప్రజలు ముందంజ వేయాలి.

ఒక దీర్ఘకాలిక పథకం వేసుకొంటే, ఆ పథకం అమలుజరిగే లోపుగా స్వల్పకాలపథకాలను అమలు జరుపుకోవాలి. ఈ స్వల్పకాల పథకములన్నీ దీర్ఘకాల పథకమునకు సౌమవం చేకూరుస్తాయి. తుంగభద్ర ప్రాజెక్టు చూడండి. ప్రాజెక్టు తయారైనా, అనీటిని రైతులు ఉపయోగించుకోలేక పోతున్నారు. ప్రభుత్వ శాఖల్లో అన్యోన్య సహకారం ఉండేటట్లయితే యీదుస్థితి ఏర్పడేదిగాదు.

ఆంధ్రరాష్ట్ర సాధన అనాదిగా వస్తున్న పాతఆర్థిక సాంఘిక వ్యవస్థలో ఒక గండి కొట్టింది. మిగతా రాష్ట్రాలు గూడా భాషా సిద్ధాంతంపై పునర్నిర్మాణమవడానికి ఆంధ్ర రాష్ట్రం దారి చూపింది"

మాతృభాషలో విద్యాబోధన జరగాలని శ్రీ నాగిరెడ్డిగారన్నారు.

శ్రీ సంజీవరెడ్డిగారికి ఏలూరు స్టేషన్లో స్వాగతం

ఏలూరు, డిసెంబరు 16: ఈఉదయం మెయిల్లో ఆంధ్రరాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు విశాఖపట్నం వెళ్తు చున్న సందర్భంలో, ఏలూరు స్టేషన్ వద్ద స్థానిక కాంగ్రెస్, కాంగ్రెసేతర ప్రముఖులు, శ్రీ దామరాజు వెంకటప్పు, (ఛైర్మన్) శ్రీ దుగ్గిరాల రాజశేఖరరావు శ్రీ రాజగోపాలరావునాయుడు. (వైస్ ఛైర్మన్) శ్రీ [illegible] గంగరాజు శ్రీ మాగంటి వెంకటనారాయణ, శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ, పలువురు విద్యార్థి కాంగ్రెస్ యువకులు కలసికొని స్వాగతమిచ్చారు. జిల్లాకలెక్టర్. శ్రీ డి. వెంకటస్వామినాయుడు, పోలీస్ సూపరింటెండెంటు శ్రీ ఎస్. [illegible] జిల్లా జడ్జీ శ్రీ కె. [illegible] రావు, అడిషనల్ జిల్లా జడ్జీ శ్రీ కె. నరసింహాచెట్టియార్, మొదలైనవారు కూడా కలసికొన్నారు.

పత్రికాచట్టం గడువు పొడిగింపు ఆర్డినెన్సు

న్యూఢిల్లీ, డిసెంబరు 19: పత్రికా చట్టం కాలపరిమితిని పెంచేందుకు [illegible] [illegible] ఆర్డినెన్సు జారీచేయబడింది. [illegible] రాష్ట్రపతి ఆర్డినెన్సు జారీ చేసినట్లు ఇవ్వాళ ప్రజాపత్రంలో తెలిపారు.

"ప్రజలందరు కలసి కృషి చేస్తేనే రాష్ట్రాభివృద్ధి"

శ్రీకాకుళంలో గవర్నరు శ్రీ త్రివేదీ ఉద్బోధ

శ్రీకాకుళం, డిసెంబరు 17: —పట్టణంలో "రెయిసెకుంట్లు" అమలు జరిపే విషయం తాను పరిశీలిస్తాననీ, శ్రీకాకుళం కళాశాలను ఫస్టుగ్రేడ్ కాలేజీగా మార్చే సమస్యగురించి విద్యాశాఖ డైరెక్టరు నివేదిక ప్రభుత్వానికి రావలసి వున్నదనీ, పౌరులు శ్రద్ధగా కృషి చేస్తే ఈ పట్టణం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందనీ ఆంధ్రరాష్ట్ర గవర్నరు శ్రీ చందూలాల్ మాధవలాల్ త్రివేదీగారు నేడు స్థానిక పురపాలకసంఘ ఉన్నత పాఠశాలలో కొత్త భవనానికి ప్రారంభోత్సవం జరుపుతూ అన్నారు.

జిల్లాకలెక్టరు శ్రీ కరియప్ప, ఆయన సతి, జిల్లాపోలీసు సూపరింటెండెంట్ ఎస్. రామచంద్రరావుగారలు వెంటరా నేటి ఉదయం గవర్నరు దంపతులు శ్రీకాకుళం మునిసిపల్ హైస్కూలు భవనంవద్దకు రాగా జిల్లాబోర్డు అధ్యక్షుడు, శాసనసభ్యుడు అయిన శ్రీ రొక్కం లక్ష్మీనరసింహం, శ్రీకాకుళం పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ ఇప్పిలి లక్ష్మీనారాయణగారలు గవర్నరు శ్రీ త్రివేదీగారికీ పురపాలక సంఘసభ్యురాలు శ్రీమతి అన్నపూర్ణ, శ్రీకాకుళం జిల్లాబోర్డు సభ్యురాలు శ్రీమతి జగన్నాథమ్మగారలు శ్రీమతి కుసుమ్ త్రివేదీగారికీ పూలదండలు వేసి స్వాగతమిచ్చారు. ఆ తరువాత జిల్లా బోర్డు అధ్యక్షుడు లక్ష్మీనరసింహం గారు బోర్డు సభ్యులనూ, పురపాలక సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణగారు మునిసిపల్ కౌన్సిల్ సభ్యులనూ గవర్నరుకు పరిచయంచేశారు.

ఛైర్మన్ లక్ష్మీనారాయణగారు గవర్నరుకు స్వాగతపత్రం సమర్పించుతూ నూతనాంధ్రరాష్ట్రం యెదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. సమర్థ పరిపాలకులైన త్రివేదీగారు ఆంధ్రరాష్ట్రానికి గవర్నరుగా లభించడం ఆంధ్రుల అదృష్టమన్నారు. ఆ తరువాత ఈ పట్టణాభివృద్ధికి జరగవలసిన పనులను పేర్కొంటూ, ఈ పట్టణానికి నీటిసప్లయి ప్రణాళికను మంజూరు చేయించవలసిందిగానూ డుమ్మువేవని రోడ్లు వేయించాలనీ, పురపాలక సంఘ కార్యాలయానికి భవనం నిర్మించేవిర్పాటు చేయించాలనీ పట్టణ నీటిసప్లయి ప్రణాళికలో మొదటిదశ అమలుజరపడానికి పౌరులే ఎనిమిదివేల రూపాయల విరాళం ఇచ్చారు కనుక ఈప్రణాళికకు ప్రథమ శ్రేణి ప్రాముఖ్యం ఇవ్వాలనీ, శ్రీకాకుళం కాలేజీని ఫస్టుగ్రేడ్ కాలేజీగా మార్పించాలనీ అభ్యర్థించారు.

శ్రీకాకుళం జిల్లాబోర్డు తరఫున బోర్డు అధ్యక్షుడు రొక్కం లక్ష్మీనరసింహంగారు గవర్నరుకు సన్మానపత్రం సమర్పించుతూ బోర్డు ఆర్థిక పరిస్థితులు సంతృప్తికరంగా లేనందున ప్రాథమిక సెకండరీ విద్యా సౌకర్యాలూ, రవాణా, ఆరోగ్య వైద్యాది సౌకర్యాలు సంతృప్తికరంగా యేర్పాటు చేయలేకపోతున్నామన్నారు. "శ్రీకాకుళం వెనుకబడిన జిల్లా. ఈప్రాంతంలోని వస్తు సంపద సక్రమోపయోగంలోకి రాలేదు. జిల్లాలో వ్యవసాయానికి వినియోగపడే ప్రతిఅంగుళం భూమినీ సాగు చెయ్యడానికి ఉపయోగపడే వంశధార, నాగావళి నదుల జలాలను సక్రమోపయోగంలోకి తీసుకు రాలేదు ఈనీళ్ళన్నీ వృధాగా సముద్రంలోకి పోతున్నాయి. పరిశీలనలన్నీ పూర్తయినా నీటి సరఫరా సౌకర్యాల అభివృద్ధి ప్రణాళికలు ప్రభుత్వ మోదం కొరకు ఎదురు చూస్తున్నవి. ఈజిల్లాలో ఉన్న ఒక్క కళాశాలను ఫస్టుగ్రేడ్ కాలేజీగా మార్చవలసి ఉన్నది. కొన్ని జిల్లా ప్రధాన కార్యాలయాలను ఇతరప్రాంతాలలో వుంచడంవల్ల ప్రజలకు ఇబ్బందిగావున్నది. బర్మానుంచి వచ్చిన కొందరికులకు పని చూపించాలి. ఈజిల్లాలో రోడ్ల నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొంతవరకు ఒక ప్రణాళికను అమలు జరిపినవి. కాని జిల్లాబోర్డు వారు ఆకార్యక్రమానికి నాలుగులక్షల రూపాయలు ఇవ్వాలనే షరతుతో ఆకార్యక్రమం ఆపివేయబడింది. శ్రీకాకుళం, పార్వతీపురం, సాలూరు పట్టణాల నీటి సరఫరా ప్రణాళికలను ప్రభుత్వం ఆమోదించాలి" అని కూడా ఆ సన్మానపత్రంలో వున్నది.

గవర్నరు త్రివేదీగారు స్వాగతానికి కృతజ్ఞత తెలుపుతూ శ్రీకాకుళం పట్టణంయొక్క ప్రాచీనపు ప్రాముఖ్యం [illegible] తెలుసుకున్నారు. [illegible] పట్టణ అభివృద్ధికి కృషి చేయవలసిన బాధ్యత పౌరులదేనంటూ నొక్కిచెప్తూ ఇలా ప్రసంగించారు.

"ఈ పట్టణంలో నీటిసప్లయి ప్రణాళిక మొదటిదశను అమలుజరపడానికి రెండు లక్షల రూపాయలు కేటాయిస్తారు. మీ పట్టణ [illegible] అనేక కార్యక్రమాల [illegible] స్థానం ఇవ్వబడింది. [illegible] [illegible] [illegible] సమస్యను పరిశీలిస్తాను. ఇక్కడి కాలేజీని ఫస్టుగ్రేడ్ కాలేజీగా మార్పించే విషయంగురించి ప్రభుత్వానికి విద్యాశాఖ డైరెక్టరు నివేదిక రావలసి ఉన్నది. కొంచెం వెనకా ముందుగా మీకు ఫస్టుగ్రేడ్ కాలేజీ వస్తుంది."

సభ్యుల ప్రశ్నలను ఆ తరువాత జిల్లాబోర్డు వారి సన్మానానికి సమాధానంగా గవర్నరు శ్రీ త్రివేదీ ఇలా చెప్పారు.

"అనేక ప్రణాళికలను గురించి పరిశీలనలు జరుగుతున్నవి. వంశధార ప్రాజెక్టు పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిందిగా రాష్ట్రప్రభుత్వం భారత ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ ప్రణాళికను అమలు జరిపినప్పుడు అది స్వయంపోషకంగా వుండాలి. నేను నాగ్దానాలు చెయ్యను. కృతనిశ్చయంతో హృదయపూర్వకంగా రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తామని మీరు నాకు వాగ్దానాలు చెయ్యాలి. రాష్ట్రాభివృద్ధికి మీ హృదయపూర్వక సహకారం కావాలి. అభివృద్ధికి దగ్గర మార్గాలు లేవు. నేను ఎక్కడికి వెళ్ళినా "ఆంధ్రదేశానికి జై" అనే నినాదాలు వినిపిస్తున్నాయి. పదేండ్లు అందరూ కష్టపడి పనిచేస్తే రాష్ట్రం అభివృద్ధికెక్కుతుంది. మొదట అయిదు సంవత్సరాలూ కష్టపడి శ్రద్ధగా నేనా పని చేస్తే, ఆ తరువాత అయిదేండ్లనుంచి పని జరుగుతుంది."

ఆ తరువాత మున్సిపల్ హైస్కూలు భవనంలో కొత్త విభాగానికి గవర్నరు శ్రీ త్రివేదీ ప్రారంభోత్సవం జరిపారు.

అటు పిదప గవర్నరు శ్రీకాకుళం కళాశాలకు వెళ్ళగా ప్రస్తుతం ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న ఆర్. కె. బాబుగారు గవర్నరు దంపతులకు స్వాగతమిచ్చి కళాశాల పాలక సభ్యులు శ్రీయుతులు నాగేశ్వరశాస్త్రి, నరసింహం, లక్ష్మణరావు గారలను, అధ్యాపకులనూ గవర్నరుకు పరిచయం చేశారు. కళాశాల విద్యార్థి సంఘాల కార్యదర్శులను కూడా గవర్నరుకు పరిచయంచేశారు.

ఆ తరువాత గవర్నరు ప్రభుత్వ హరిజన విద్యార్థి వసతి గృహానికి వెళ్లారు. హరిజన సంక్షేమ శాఖాధికారి కె. సర్వేశ్వరరావుగారు అక్కడ జరుగుతున్న పనులు గవర్నరుకు వివరించారు.

అటు పిదప గవర్నరు ట్రెయినింగ్ స్కూల్ ఆవరణలో జిల్లా వ్యవసాయ వస్తు ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరిపారు. అక్కడ్నిర్ణరకరకాల వ్యవసాయ పనిముట్లూ, కూరగాయలు, పచ్చని వడువనూలు, మొదలైన కుటీర పరిశ్రమ ఉత్పత్తులను గవర్నరు చూచారు. వంశధారా ప్రాజెక్టు నమూనాలుకూడా రెండు ఈ ప్రదర్శనలలో ప్రదర్శించబడినవి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె. కొండయ్యగారు ఆ ప్రాజెక్టు నమూనాలోని విషయాలు గవర్నరుకు వివరించారు. అక్కడినుంచి గవర్నరు కలెక్టరు బంగాళాకు వెళ్ళారు.

సాయంకాలం కలెక్టరు బంగళా వద్దనుంచి కలెక్టరాఫీసువద్దకు ఊరేగింపుతో గవర్నరును తీసుకువెళ్ళారు. అక్కడ నోవర్సుదళంవారు గవర్నరుకు స్వాగత గౌరవాభివందనం సమర్పించారు. జిల్లా కలెక్టరు కరియప్పగారు జిల్లా ఉద్యోగులను, సాంఘిక సంక్షేమ సంఘాల కార్యదర్శులు శ్రీమతి కరియప్ప, శ్రీ బి. ఎల్. కె. శాస్త్రి, పి. వి. రమణయ్య, వి. రామనారాయణ్ గారలను గవర్నరుకు పరిచయం చేశారు. కార్యదర్శులు గవర్నరుకు తమసంఘ కార్యక్రమాలను గురించి గవర్నరుకు నివేదికలు సమర్పించారు. వెనుకబడిన ఈ జిల్లాలోని సాంఘికాభివృద్ధి కార్యక్రమాలకు ప్రజాసహాయం ఇతోధికంగా లభించవలసిన అవసరం వివరిస్తూ శ్రీమతి కరియప్పగారు గవర్నరుకుస్వాగతపత్రం సమర్పించారు.

గవర్నరు శ్రీ త్రివేదీగారు తమ సమాధానంలో అనతికాలంలో ఈ సంఘాలు చేసిన కృషిని ప్రశంసించారు.

ఆ తరువాత గవర్నరు రెవిన్యూ శాఖోద్యోగుల క్లబ్బుకు వెళ్లారు. అక్కడినుంచి ఆముదాలవలసకు వెళ్ళగా పార్లమెంటు సభ్యుడు బి. రాజగోపాలరావుగారు గవర్నరుకు స్వాగతమిచ్చారు. వంశధార ప్రాజెక్టు రిజర్వాయరు లాగా తయారు చేయబడిన ఒక 'కేక్' ఈ సందర్భంలో ఏర్పాటు చేయబడిన విందులో తిను బండారంగా గవర్నరు విందారగించే మేజామీద పెట్టారు. ఆ 'కేక్' ను కోయ్యవలసిందిగా గవర్నరును రాజగోపాలరావుగారు అభ్యర్థించగా గవర్నరు "ఆ ఆలోచన చాలా బాగా వున్నదని" ప్రశంసించారు. ఆ తరువాత వచ్చేనెలలో వంశధార ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకోవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ రాజగోపాలరావుగారు గవర్నరుకు స్వాగత పత్రం సమర్పించారు. ఆముదాలవలస పంచాయతీబోర్డు అధ్యక్షుడుకూడా గవర్నరుకు స్వాగతపత్రం సమర్పించి పంచాయతీబోర్డు సభ్యులను పరిచయం చేశారు.

గవర్నరు తమ సమాధానంలో ఆముదాలవలస పంచాయతీబోర్డు స్వయంపోషకంగా వున్నందుకు అభినందించారు.

ఆ తరువాత అక్కడి లోకల్ ఫండ్ ఆస్పత్రి భవనానికి గవర్నరు శంకుస్థాపన జరుపుతూ మంత్రులు, శాసన సభ్యులతో అందరూ ఆంధ్ర రాష్ట్రాభివృద్ధికి కృషి చెయ్యాలని ఉద్బోధించారు. ఈ సందర్భంలో గవర్నరు ప్రసంగాన్ని రొక్కం లక్ష్మీనరసింహంగారు తెలుగులోకి అనువదించారు.

ఇక్కడినుంచి గవర్నరు విశాఖపట్టణం వెళ్లారు. (స్వ. వి.)

ఒరిస్సాలో బంగారు గనులు

ఎస్. ఎస్. భట్నగరు ప్రకటన

కటక్, డిసెం 18: యూనివర్శిటీల గ్రాంట్ల కమీషను అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. భట్నగర్, నేడు, ఒరిస్సా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సభలో ప్రసంగిస్తూ, కియోంజర్ ప్రాంతాల్లో సుమారు 42 మైళ్ల విస్తీర్ణంలో, బంగారు గనులు ఉండి ఉండవచ్చునని, ఖనిజములకు సంబంధించి ఇండియన్ బ్యూరో తెలియజేసిందని, ఇప్పుడీ ప్రాంతంలో పరిశోధన జరుగుతున్నదని వెల్లడించారు. బంగారు ఫలానిచోట యింత ఉన్నదని ఖచ్చితంగా నిర్ధారణ అయ్యేలోపుగా, నేనీ విషయం వెలడి చేయుటకు జంకుచున్నాను. ఎందుకంటే, బంగారం ఉన్నట్లు ఏమాత్రం సూచాయగా తెలిసినా, ప్రజలు పగిలిబడి గని స్పెక్యులేషన్ పెచ్చుపెరగడం సంభవిస్తుంది" అని భట్నగర్ అన్నారు.

ప్రభుత్వంతో సహకరించండి

అమలాపురంలో ప్రకాశంగారి ఉద్బోధ

అమలాపురం, డిసెంబరు19: ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వంతోనూ, నెహ్రూ ప్రభుత్వంతోనూ ఇతోధికంగా సహకరించవలసిందిగా నిన్న ఇక్కడ జరిగిన బహిరంగసభలో ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు ఉద్బోధించారు.

శాసనసభ్యులు శ్రీ రామభద్రరాజు, కృష్ణారావుగారలూ, జిల్లా కలెక్టరు సాంబమూర్తిగారూ వెంటరా నిన్న సాయంకాలం ముఖ్యమంత్రి ప్రకాశం పంతులుగారు ఇక్కడికి వచ్చారు. కోటిపల్లివద్ద శ్రీయుతులు కొవ్వూరి శివవెంకటరత్నం, కె. సూర్యనారాయణ, జొన్నా అప్పలస్వామి, తురగా పురుషోత్తం, వానపల్లి జగ్గరాజు, రెవిన్యూడివిజనల్ ఆఫీసరు ప్రేమలు గారలు పంతులు గారికి స్వాగతమిచ్చారు. రహదారి బంగళాలో కొంచెంసేపు విశ్రమించిన తరువాత స్థానిక జిల్లాబోర్డు ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి ప్రకాశం పంతులుగారు ప్రాజెక్టుల విషయంలోను, ఆహారసమస్య విషయంలోను ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు, పథకాలను వివరించారు. తాము అవిభక్త మద్రాసురాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించిన ఫిర్కా అభివృద్ధి కార్యక్రమాలకూ ఇప్పుడు అమలు జరుగుతున్న సమాజవికాస కార్యక్రమాలకుగల సన్నిహిత సంబంధం కూడా పంతులుగారు వివరించారు. ఆంధ్రలో అభివృద్ధి ప్రణాళికలకు సహాయపడే విషయంలో ప్రధాని నెహ్రూ అత్యంత శ్రద్ధవహిస్తున్నారన్నారు. నెహ్రూ ప్రభుత్వంతోను, ఆంధ్రరాష్ట్రప్రభుత్వంతోను ఇతోధికంగా సహకరించవలసిందిగా ఉద్బోధించారు.

అంతకుముందు అమలాపురం పురపాలకసంఘంతరఫున ఛైర్మన్ కృష్ణమూర్తిగారూ, కోనసీమ భానోజీ రామర్సు కళాశాల విద్యార్థులతరఫున ప్రిన్సిపాల్ రామచంద్రరావుగారూ, ఉభయగోదావరి కృష్ణాజిల్లాల శెట్టిబలిజీ సంఘసభ్యులూ అధ్యక్షుడు ముఖ్యమంత్రికి సన్మానపత్రాలు సమర్పించారు.

సభతరువాత ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంపంతులుగారు ఇక్కడినుంచి బొబ్బర్లంకమీదుగా రాజమండ్రి వెళ్ళారు.

అనకాపల్లికి ప్రకాశంగారి రాక

ఈనెల 17 వ తేదీ వుదయం ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంలో ఈ పట్టణంలోని లింగమూర్తిహాలులో బహిరంగసభ జరిగింది. అనకాపల్లి పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు గ్రంధి కన్నయ్యపంతులుగారు, పట్టణ కాంగ్రెసు పెద్దలనూ ముఖ్యమంత్రికి పరిచయంచేశారు. ప్రకాశంపంతులుగారు సభలో సమాజవికాస కార్యక్రమాలు, ఇరిగేషన్ ప్రణాళికలు మొదలైనవాటినిగురించి ప్రసంగించి రాష్ట్రంలో ప్రభుత్వం నెలకొల్పి ప్రజలను చూచిపోదామని పర్యటనకు వచ్చామన్నారు.

సుగుణవిలాస సభ

బ్ర॥ శ్రీ॥ వేదం వెంకటరాయశాస్త్రి గారు రచించిన "ప్రతాపరుద్రీయ" నాటకమును 20 వ తేదీ ఆదివారం సాయంత్రం 6-45 గం॥ సుగుణవిలాస సభవారు మ్యూజియం థియేటరులో ప్రదర్శిస్తారు.

సంపాదకునకు లేఖలు

రాష్ట్ర ప్రభుత్వ మొహరు

అయ్యా! ఇటీవల ఆంధ్రప్రభుత్వం "ప్రభుత్వ మొహరు" నమూనాలను ప్రాయవలసినదిగా కోరుతూ తమ సర్వ యాభిప్రాయాలను ఈ క్రిందివిధంగా తెలియజేసింది. "అమరావతీ స్థూపమునందలి చక్రమునూ, అమరావతీ పూర్ణకుంభమునూ, అశోకసింహాలు వహిస్తూ (మూయుచూ) అవన్నీ యూకలిసి, ఒకే వర్తులంలో ఇమిడియుండవలెను" అని ఆదేశించింది. కాని 10-12-53 తేదీ పత్రికలలో ప్రకటించిన తమ ఆమోదం పొందిన ముద్రయందు, తామతో లుత గావించిన నిర్ణయ విధానాలకునూ, తమ ఆమోదముద్రకునూ ఏమియూ సంబంధం లేదు. ఆమోదము ద్రలో" సింహములకు వెనుక చక్రముంచినట్లునూ పూర్ణకుంభము ఆచక్రములో అమర్చబడియున్నట్లునూ స్పష్టముగా తెలియుచున్నది. అదిగాక, అసలు అశోకుని 1 వ తేదీని ప్రకటించిన అసలు ముద్రయందలి చక్రమునకు 36 ఆకులున్నవి. దీనిలో 41 ఆకులుండుటయేగాక అసంపూర్ణ చక్రము గాలియాడై, మన యిష్టానుసారంగా చక్రము మార్చివేయడం జరిగింది. నిష్పాక్షికంగా, న్యాయసమ్మతంగా గెలుపొందిన చిత్రకారునికి న్యాయము పూర్వక జోహారులు. ఇటు

బాలగోపాల భాస్కరరాజు,
తాడేపల్లిగూడెం.

ఆత్మకూరు తాలూకాలో వ్యవసాయ ఋణాలు

అయ్యా, ఆత్మకూరు తాలూకాలో వ్యవసాయ అప్పులను 1954 జూన్ వరకూ వసూళ్లను పొడిగించడం ప్రస్తుతం అవసరం. ఆత్మకూరు తాలూకాలో గత సంవత్సరం వర్షాలులేక-వచ్చినా డిసెంబరులో వచ్చి పంటలు దెబ్బతినటం జరిగింది. దీనికితోడు పంచాయతీ బోర్డులు ఇంటిపన్ను, బంజరు, రెండు సంవత్సరములపన్నులు ఇప్పుడే వసూళ్లు ప్రారంభించారు. సరిగా యిప్పుడే ధాన్యం ధరలు పడిపోయి, అదియు నాకొనవారులేక, చేతిలో దమ్మిడీ లేక రైతులు, నానా యిబ్బందుల పాలయి పోతున్నారు. యిట్టి సమయంలో నే అప్పులు కట్టమని తీవ్రమైన వత్తిడి ప్రారంభమయింది. ప్రభుత్వం యెంత వత్తిడి చేసినా రైతు దగ్గర డబ్బు లేదు. అందువల్ల పంట చేతికి వచ్చేంతవరకూ అంటే, కనీసం 1954 సంవత్సరం జూన్ వరకైనా వసూళ్లు అపుచేసితే వడ్డీతో సహా అప్పులు అప్పుడయితే చెల్లించుకోగలరు. కావున ప్రభుత్వం అప్పుల వసూళ్ళు ప్రస్తుతానికి ఆపుదల చేయుమని కోరుచున్నాను.

నెల్లూరు. జె. సి. కొండయ్య.

ఆంధ్రరాష్ట్రములో తెలుగు పండితుల స్థితి

అయ్యా, 1-12-1953న వెలువడిన పత్రికలో, సంపాదకునకు లేఖలు, అను శీర్షిక క్రింద, శ్రీ తోట్యోటి భానుమూర్తిగారిచే 'ఆంధ్రరాష్ట్రములో తెలుగుపండితుల స్థితి' అను లేఖలో, ఆ సెసరు మాస్కులు కూడా రాకుండ, పరీక్షలు ప్యాసయిన సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు, తెలుగు బోధించుటకు, అవగ్గులనీ వారి మాటలను నమ్మి, తెలుగు భాషా ప్రమాణము క్షీణించి పోవుచున్నదనీ, పేర్కొనబడినది.

ఈ సత్యమును వారెప్పుడెట్లు పరిశోధించిరో విశదముగుట లేదు. రాష్ట్రములో 1వ ఫారమునుండి, 6వ. ఫారము వరకు, సెకండరీగ్రేడు ఉపాధ్యాయులు, తెలుగు బోధింపవచ్చునను, ఉత్తరువు ఎప్పటి నుండియో గలదు. ఆ ఉత్తరువు ప్రకారము, రాష్ట్రము మొత్తముమీద, ఎన్ని పాఠశాలలందు, సెకండరీగ్రేడు ఉపాధ్యాయులు, తెలుగు బోధించుచున్నారో, వారికి విశదమేనా! పెనకు పేలు పాఠశాలలలో, తెలుగు పండితులే బోధించుచున్నారే! అచట ప్రమాణము క్షీణించుటకుగల కారణమేమో వారు వివరించగలరా!

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఏర్పడినదాదిగా, తెలుగు భాషను, ఆదినుండి అంతమువరకు, భాషాకోవిదులైన తెలుగు పండితులే బోధించుచుండిరి గదా! కాని అధిక సంఖ్యాకులు, సవతిపోతుటు, మాతృభాష యందుకూడ, ప్రభుత్వ పరీక్షలందు కృతార్థులు కాలేక పోవుటకు గలకారణమేమి?

పై ఫలితమును బట్టి, అధిక సంఖ్యాకులను, తెలుగు భాషలో నిష్ప్రయోజకులుగా తయారుచేయు, అగ్రేసరు మాస్కులవారు, వీరినిబోలు తెలుగు పండితులా! లేక సెకండరీగ్రేడు ఉపాధ్యాయులా! ఇట్లు,

ముదినేపల్లి. ఎ. వి. రాఘవయ్య.

రాయలసీమ ప్రజాపరిషత్తు సమావేశం వాయిదా

కడప, డిసెంబరు 18: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు, ఆంధ్ర అసెంబ్లీ సమావేశాల కారణంగా, ఈనెల 25 వ జరగవలసిన రాయలసీమ ప్రజాపరిషత్తు సమావేశం జనవరి 30, 31 వ తేదీలకు వాయిదా పడిందని ఆ పరిషత్తు సెక్రటరీ శాంతిరెడ్డిగారు ప్రకటిస్తున్నారు.

ఆంధ్రపత్రిక ✶ సారస్వతానుబంధం


1953 సం॥ డిశంబరునెల 20-వ తేదీ, ఆదివారము

కథానిక

గృహిణేవ గృహం

—శ్రీ ఇసకపల్లి లక్ష్మీనృసింహశాస్త్రి—

[illegible]



విజయవాడలో ఇటీవల జరిగిన తెలుగుభాషాసమితి పంచమవార్షిక బహుమతిప్రదానోత్సవసభలో పాల్గొన్న పెద్దలు శ్రీయుతులు గిడుగు సీతాపతి, కోరాడ రామకృష్ణయ్య, బులుసు పట్టాభిరామారావు, బెజవాడ గోపాలరెడ్డి, ఉన్నవ లక్ష్మీనారాయణ, పసల సూర్యచంద్రరావు, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, మోటూరు సత్యనారాయణ, జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి, జటావల్లభుల పురుషోత్తం, మల్లంపల్లి సోమశేఖరశర్మ, మంత్రవాది వెంకటరత్నం, కొటూరు వెంకటేశ్వరరావు, రజనీకాంతరావు ప్రభృతులు.

పట్టిందంటే, స్వప్నంలో కూడా వీణ్ణి ... చింతే.

జీవితాల్లో అనుకున్నవన్నీ జరగవు. అనుకున్నది జరిగిన తర్వాత పొందే ...

నిర్ణయానికి రావటం కష్టమనిపిస్తోంది. వసంతి అందచందాల్లో మోహము రవి గ్రహించకపోలేదు. సుజాతిలో సౌజన్యం రవినిఆకర్షించకపోలేదు. రవి సుజా...

చెప్పటం అసహజంకాదు. అందువలన సుజాతను మనసారా ప్రేమించి, ఆమెను ఈనాడు అన్యాయం చేస్తాడా అని రవిపైపుకి తిరిగి అడిగే సావకాశం ...

[illegible]

అవస్థ వచ్చి ప్రత్యేకంగా వ్యక్తులు చెప్పవలసిన విషయము. ఆయావ్యక్తులకు అనిర్వచనాలు తమతమ జీవితాలో సమన్వయించుకోలేకపోతే, ప్రేమ అనే మాటకు క్రొత్త క్రొత్త నిర్వచనాలు అందంలో సుజాతకు తీసిపోదు, ఆమె ముఖ వర్చస్సుకు ఆమె కంఠంచుట్టు అలుముకుపోయిన హారాలు యింకా వన్నె తెస్తున్నాయి. వసంతకూడా ర...

(8-వ పేజీ చూడుడు)



[illegible] శ్రీ[illegible] (సారస్వతోపాసి) [illegible] శ్రీమతి, లాయరుగారిల పంతోషన[illegible]

ప్రపంచ కార్యక్రమం

విద్యార్థులు

శ్రీ హెచ్. ఆర్. సూర్యదేవ

కొందరి వ్యక్తుల కలయికయే సంఘము. వ్యక్తివికాసమే సంఘపురోగమనం. కాని సంఘ పురోగమనం పేరిట జాతీయవాదం ఒకవైపు కమ్యూనిజం మరొకవైపు మనిషి వినాశనం చేస్తున్నవి. సంఘానికి వ్యక్తులు మూల స్తంభాలన్న విషయాన్ని మర్చిపోయి వ్యక్తివికాసాన్ని అరికట్టే జాతీయవాదం, కమ్యూనిజాలు పైకి రావడానికి ప్రయత్నిస్తున్నవి. కాని ఈ ప్రయత్నాల్లో జాతీయవాదం ప్రజల హైలిన్యానికి తట్టుకోలేకపోయింది. జాతీయవాదం పూర్తిగా మరణించిందనే చెప్పవచ్చు. మునిటింటక ...

మునుపట్లు దూరశ్రవణ యంత్రాల ద్వారా దీర్ఘోపన్యాసాలు చేసినంత మాత్రాన సమస్య పరిష్కారమవుతుందనుకోవడం మన నాయకుల భ్రమ తప్ప మరేమీ కాదు. అయితే మరి చేయవలసిందేమిటి? ఒక్కొక్కటి ...

... సహాయపడుతున్నారు. అదే విధముగ బ్రిటనులో కూడా. "అమెరికాలోని 2500 నగరాలలోని లక్షమంది హైస్కూలు విద్యార్థులు 1953 వేసవి సెలవులలో సహాయపడ్డారు. వీరందరికీ అమెరికా ప్రభుత్వ కార్మికశాఖ కృతజ్ఞత ప్రకటించినది. ఏటేట కార్మికశాఖ తాలూకు ఉద్యోగసదుపాయ కార్యాలయం నగర పరిసరాలలో ఉంటే సెలవులలో పనిజేయడానికి ఇష్టపడే విద్యార్థులను సమీకరిస్తుంది. 1953 లో ఈ కార్యాలయోద్యోగులు నగరాలలోని స్కూళ్ళకు ఉపాధ్యాయ సంరక్షక సభలకు, చర్చిలకు వెళ్ళి మొత్తం 6 లక్షలమంది విద్యార్థులను సమీకరించింది. ఈ సంవత్సరం ఒక ...

[illegible]

(9వ పేజీ చూడుడు)

శిథిలావశిష్టమైన కొండపల్లిగ్రామం

శ్రీ అగస్త్య రామకృష్ణ

కాకతీయ సామ్రాజ్యం యవనుల వాడికి లొంగిపోయినతర్వాత ఆంధ్ర వని పెక్కు ఇక్కట్ల పాలయింది. అటువంటి మహాతరంలో తలెత్తిన రెడ్డి సామ్రాజ్యము ఆంధ్ర వైభవానికి మెరుగులు దిద్దింది. 14, 15 వ శతా...

సత్యం ఏమో తెలియదుగాని చూచినవారికది వేశ్యవాటికగా తోచదు. అశిఖరాగ్రానికి ఎక్కటంకూడ చాల కష్టం. ఇంచుమించు మనిషి పాకవలసి వస్తుంది-ఇవి ప్రతి జిజ్ఞాసువూ పైన ...

[illegible]

అహోబిల క్షేత్రం పునరుద్ధరణ ప్రయత్నం

అహోబిలం చరిత్ర చూస్తే, ఆంధ్ర దేశాన్ని హిరణ్యకశిపుడు పాలించినట్లు... హిరణ్యకశిపుడు ఆంధ్రరాజే అయినట్లు తోచక తప్పదు. హిరణ్యకశిపుడు ఆంధ్రుడే కాని ప్రహ్లాదుడు కూడా ఆంధ్రుడే కదా. అది అంతా సంతోషించతగినది. ప్రహ్లాదుని కష్టాలనుంచి హిరణ్యకశిపుని తప్పించటానికి, శ్రీమన్నారాయణుడు నరసింహావతారం ఎత్తాడు. నరసింహావతారంలో ఆయన కొండ కొండలు తిరిగి ... పని ముగించుకున్నాక, భక్తులంతా ఎలాగో నానా అవస్థలు పడి ఆయనను ఆరాధించుచున్నారు. ... తిరిగి భగవానుని ప్రసాదుని చేసుకున్నారు. నరసింహుడు ఉగ్రరూపాన్ని విడిచి, ప్రసన్నుడయ్యాడు.

ప్రదక్షిణం చేస్తూ సేవిస్తున్నారు. వారి పట్టుదల విశ్వాసాలు మెచ్చుకోదగినవి. అడవి కొండ సెలయేళ్ళు ప్రకృతి సౌందర్యాలకు నిలయమైన 8 చదరపు మైళ్ళలో ఇన్ని క్షేత్రాలు ఇన్ని తీర్థాలు నెలకొనటం... భక్తులకు పరీక్ష కాక మరేమవుతాయి? భక్తులకు సౌకర్యాలేవీ లేవు... భగవానుడు తప్ప.

దిగువ అహోబిలంనుంచి ఎగువ అహోబిలానికి పోయే మార్గాన్ని బాగు పరచటానికి కూడా మఠాధిపతి కొంత ధనం ఇవ్వటానికి తయారుగా వున్నారట. అంతే.

జ్వాలాహోబిల మాలోల
క్రోడా కారంజ భార్గవ
యోగానంద చ్ఛత్రవట
పావనా నవమూర్తయే,

ఈ నవనరసింహాలకూ పూజలు ...

మార్గం

దిగువ అహోబిలం

అహోబిల క్షేత్రం

చెంచులక్ష్మి

భక్తులకు వసతి

గృహిణేవ గృహం

(7వ పేజీ తరువాయి)

విహృదయానికి అతి సన్నిహితమైన దేదవని, వసంత యే దృష్టిలో ఆకర్షించింది? ఇక ప్రేమకు అర్థంయేమిటి? వసంతను పెళ్ళి చేసుకోవటానికి రవి నిశ్చయించుకున్నాడు. సుజాతవిషయము తలచుకున్నప్పుడల్లా విక్షిప్తులు ఉంటుంది రవికి. ఆ నిర్ణయానికి, ఆ అభిప్రాయానికి రావటానికి రవి ప్రయత్నిస్తున్నాడు. అలాంటి నిర్ణయము ఎదుట వారిని తృప్తి పరచలేదు సరిగదా, తన మనస్సే సమాధానానికి రాలేదు. అవును సుజాతను మనసారా ప్రేమించాను. ఇప్పుడుమాత్రము దానికి విరుద్ధమేముంది? ఇప్పుడు ప్రేమిస్తున్నాను. సుజాతను అన్యాయం చేయ్యను. ఇది నా నిశ్చితాభిప్రాయము. ఆమెకు కూడ మంచి సంబంధము దొరకాలి. గృహస్థజీవితంలో ఆమెకూడా సుఖం పొందాలి. ఆమెకు యీ వివాహము కాలేదని లోపం వుండకూడదు. అట్లా చేయ్యటం నా విధి. అప్పుడు నా ప్రేమకు అర్థం సాఫల్యం అవుతుంది. ఎంతో ఉదాత్తము!

'అవును నిన్ను మనసారా ప్రేమించిన మాట వాస్తవమే. ...

భూమి సంస్కరణలు

శ్రీ ద్రోణంరాజు బంగారురాజు

భూమి సంస్కరణల ...

ఎన్. జి. ఓ. ల జీతాలు

ముఖ్యమంత్రి ప్రకాశంగారికి విజ్ఞప్తి

కర్నూలు నీటి సప్లయి

... సప్లయి ఆగిపోతూ వుంటుంది.

ప్రభుత్వం మాత్రం పబ్లిక్ వర్క్సుశాఖ సూచించిన నీటి సప్లయి అభివృద్ధి ప్రణాళికను ఇంతవరకు ఆమోదించలేదు.

పునర్నిర్మాణ కార్యక్రమం:

(7వ పేజీ తరువాయి)

ఈ కార్యక్రమం దాల్చినప్పుడు వీరి బుర్రలు పనిచేయవు. మన విద్యావిధానమే దీనికంతకు కారణము.

నేటి విద్యార్థులే భావిభారత నిర్మాతలు. రాజకీయ నాయకులు, సంఘ సంస్కర్తలు, శాస్త్రవేత్తలు, డాక్టర్లు, లాయర్లు వ్యాపారస్థులు గూడ భావిభారతావనిలో నేటి విద్యార్థులే. కాబట్టి భావిభారత రథం ఒడుదుడుకులు లేకుండ పయనించవలెనన్న నేటి విద్యార్థులుగ నున్న వ్రుడే మన దేశపు సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు అవగాహనయైయుండాలి. ఈ అవగాహన జరగాలంటే విద్యార్థులు గానున్నప్పుడు మాత్రమే ఆయా రంగాల్లో, కార్యక్రమాలలో ప్రత్యక్ష శిక్షణపొంది తీరాలి. అది తప్పనిసరి తక్షణ కర్తవ్యం. అట్టి శిక్షణ యేమియు పొందనివారు నిరుత్సాహమైన బాధ్యతలను నెత్తిన వహించబట్టే మన దేశం పురోగమనానికి ఒడుదుడుకులు తగలడమిస్తున్నది.

అయితే మన విద్యార్థులు సాంఘిక సేవ చేయాలంటే యేమి చేయాలి?

జవసత్వాలు పరిశీలించాలి. అట్టి పరిస్థితులలో అభ్యుదయకరమైన యెన్నియో మార్పులను వ్యవసాయరంగమందు తీసుకొని రావలసియున్నది. ... ఇంతటి అభివృద్ధికరమయిన మార్పు (Revolutionary change) విద్యార్థులలో రావలయునన్న ప్రభుత్వం నేటి మన విద్యావిధానాన్ని పూర్తిగా సంస్కరించాలి. ఈ కార్యక్రమాన్ని వారి విద్యావిధానంలో ఒక భాగంగా విద్యార్థులందరు నిర్వహించేటట్లు చేయాలి. దీనివలన దేశం బాగుపడటమే కాక విద్యార్థులు సుశిక్షితులుగా తయారు కావడానికి సంపూర్ణమయిన అవకాశాలు కల్పించుచున్నవి.

ఇప్పటికే చాలా కాలం అనవసరంగా దుర్వినియోగం చేయబడింది. ప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధ తీసుకొనే సూచనలేమీ కన్పించడం లేదు. విద్యార్థులలో నూటికి 95 మంది ...

సీరియల్ ☆ రచన :- ఫిరోజ్ చంద్

పంజాబ్ కేసరి

—2— లాలా లజపతిరాయ్

లజపతిరాయ్ తల్లి శ్రీమతి గులాబ్ దేవిని అత్యంత ప్రతిభావంతురాలైన యిల్లాలుగా పేర్కొనవచ్చు. రాధాకిషన్ లాంటి ఆ వేశపరుడైన భర్తను త్రోవ తిప్పుకుంటూ యిద్దరు ... మున్షీ రాధాకిషన్ నెలజీతం 25 రూపాయలు; నిరంతరం మత గ్రంథాలపఠనంలోనూ, విజ్ఞానార్జనలోనూ సదువుతూ వుండటం తప్ప పైవారి ఆశ్రయం సంపాదించడానికి యీ సణాత్రలం కూడా పనిచేసేవాడు కాదు. అందుచేత ఆ ఉపాధ్యాయ వృత్తిలో కూడా యేమీ పైకి రాలేకపోయాడు. జీవితమంతా పనిచేస్తే ...

కారణంగా ఇస్లాం మతాన్ని అవగతం చేసుకున్న మాదిరిగా మూలగ్రంథాలు చదివే సావకాశం లేకపోయినా, హిందూమతాన్ని గురించి ఉర్దూలో వున్న వాఙ్మయాన్నంతా క్షుణ్ణంగా చదివాడు. అయితే, ఆయన యేదశలోనూ కూడా తన కుమారునికి మల్లే ఆర్యసమాజంలో చేరలేదు. ఈ మాత స్వేచ్ఛ ఆయనను, ఆర్యసమాజం ప్రకారం, వేదాంత విచారణ ప్రకారం యెక్కువగా మొగ్గ జేసింది. వేదాంత గ్రంథాలలో వుంటే, జైనానికి ... ఆయన్ను యెక్కువగా ఆకర్షించింది. వార్ధక దశలో, మానసికోపశాంతికి ఆయనను ఉపనిషత్తులు ఆధారాలైనాయి.

ముని రాధాకిషన్ 70వ పడిలో ...

బంపారా అంటూ, అందోళనగా అడుగుతూ వచ్చారు.

జీవితంలోని ప్రథమ దశలో అయన అనుభవించిన దారిద్ర్యాన్ని, కొడుకులు పైకొచ్చిన తరువాత యిప్పుడు అనుభవిస్తూన్న సంపదనూ ఆయన ఒకే ఆధ్యాత్మిక దృష్టితో స్వీకరించాడు. సంపద చేకూరిన అనంతరం కూడా చాలా నిరాడంబరంగా జీవితం గడుపుతూ వుంటేవారు. తన కుమార్తు అంతటి కీర్తిప్రతిష్ఠలు ఆర్జించుకున్నా యీ విషయం ఆయనకు అజపున్నట్టే వుండేదిగాదు. కొడుకులు ఆయన్ని యెంతో గౌరవించే వారు. ఆయన మాత్రం మామూలు తండ్రుల ధోరణిలో కొడుకులమీద అధికారాన్ని చెలాయించటానికి ప్రయత్నించేవారు కారు. ఆయన 82వ యేట చనిపోయారు. లజపతిరాయ్ జైల్లో వుం...

వారఫలాలు

(శ్రీ రావినూతల ఆంజనేయులు)

డిసెంబరు 20 వ తేదీ మొదలు డిసెంబరు 26 వ తేదీ వరకు

యంలో విద్యుల్లతను గురించి యితరులేమనుకొంటున్నారో అని సతమతమై విచారిస్తారు. అందువల్ల సంతోషాలు సన్నగిలవు. ప్రయాణం వల్ల వృథా వ్యయం అవుతుంది. అందువల్ల సుభ పుణ్యకార్యాలను తృప్తికరంగా జరుపలేక పోతారు. ... 24, 25 26 ల్లో విదేశోత్తిగా ప్రారంభించవద్దు.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో రవి, బుధ, శుక్రులు అనుకూలురు. గ్రహబలం ఇరుకైపులా యిముండటంవల్ల ఫలితం కొన్ని వ్యవహారాలలో విజయాన్ని మరికొన్నింటిలో అపజయాన్ని సూచిస్తుంది. ...

వహించడం మంచిది. ఆస్తి పరిష్కారాలు కొంత సుముఖంగా యుంటవి. కాని ముగియవు. మానసిక సంచలనాన్ని తగ్గించి దైవధ్యానం జరుపుంటే మేలు కలుగుతుంది.

ఉపాధ్యాయులఉద్యోగ వయోపరిమితి

55 నుండి 60 కి పెంచాలని విద్యామంత్రి విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)


విజయవాడ, డిసెంబరు 16 : ఉపాధ్యాయుల, ప్రధానోపాధ్యాయుల పదవీ వయోపరిమితిని 55 నుండి 60 సంవత్సరములకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతూ కృష్ణాజిల్లా ...




చైనా ఆరోగ్యమంత్రి శ్రీమతి లీ-టెహ్-చూఆన్ ఇటీవల ఢిల్లీలో ప్రధాని నెహ్రూను సందర్శించింది.



కమర్ హాస్టేల్ కాందిశీక మహిళాశిక్షణ కేంద్రంలో ప్రధాని నెహ్రూ. ఇది తూర్పుపాకిస్థాన్‌నుంచి వచ్చిన కాందిశీక మహిళల శిక్షణకు ఏర్పరచిన కేంద్రం, ఇక్కడ శిక్షణపొందినవారు అమ్మకానికి తయారుచేసిన వివిధరకాల బిస్‌కెట్లనూ, రొట్టెలనూ ప్రధాని పరిశీలించుచున్నారు.



ఏలూరు పురపాలకసంఘం తరఫున కీ. శే. పొట్టి శ్రీరాములుగారి వర్ధంతి మహోత్సవం జరిగింది. అధ్యక్షులు చామర్తి వెంకటరావు, ఉపాధ్యక్షులు రాజగోపాలరావునాయుడు దుగ్గిరాల రాజశేఖరరావు, కంభంపాటి కన్నయ్య మొదలైన ప్రముఖులు మహోత్సవంలో పాల్గొన్నారు.




పిఠాపురం శాఖా కో ఆప్‌రేటివ్ బ్యాంకు మేనేజరు శ్రీ పి. పార్వతీశ్వరరావుగారు, రాజమండ్రి అడిషనల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేటుగా వెళ్లుచున్న సందర్భంలో వారి గౌరవార్థం జరిగిన టీపార్టీ విందు.



[illegible] శ్రీ [illegible] ప్రభుత్వ [illegible] శ్రీ [illegible] కాలేజి [illegible] వుత్సవాల [illegible]
మొదలైన వారు సింహాచలం కొండ [illegible] పాల్గొని ఉపన్యసించారు.



ఏలూరు మునిసిపల్ ఓల్ కలెక్టర్ల సంఘం సర్వసభ్య సమావేశంలో ఎన్నుకోబడిన నూతన కార్యవర్గం. అధ్యక్షులు శ్రీ తెల్లి సత్యనారాయణ, కార్యదర్శి శ్రీ మేకా రామకృష్ణరావు.



విజయావారి చంద్రహారంలో బలచిత్ర వచ్చిన దేవకన్యను (సావిత్రిని) తిరస్కరిస్తున్న చందనరాజు ఎన్.టి. (రామారావు)



ఆఖిల హైదరాబాదు కళాశాలాంధ్రవిద్యార్థి సమితి సంఘ ఆధ్వర్యమున జరిగిన ఆంధ్రాభ్యుదయోత్సవ నాటకాల పోటీలో ఉత్తమ నటుడుగా బహూకృతి పొందిన ఉస్మానియా సైన్సు కాలేజి విద్యార్థి శ్రీ పి. రామారావు.

న్యాయపరిపాలనా విధానంలో లోపాల సంస్కరణ

న్యాయవాదులతగుసూచనలివ్వాలని లా మంత్రి సూచన ఏలూరుసభలో విశ్వనాధంగారిప్రసంగం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

ఏలూరు, డిసెంబరు 16: "మన న్యాయపరిపాలనా విధానంలో క్రమక్రమంగా ఏర్పడ్డ అనేక లోపాలు సవరణ చేయవలసిన అవసరం ఉందని విషయంలో నేను మీతో ఏకీభవిస్తాను. అయితే న్యాయపరిపాలనలో అనుభవంగల న్యాయవాదులు సమగ్రంగా విచారించి తగు సూచనలివ్వాలి" అని ఆంధ్రరాష్ట్ర న్యాయశాఖ మంత్రి శ్రీ విశ్వనాధంగారు ఏలూరు న్యాయవాద సంఘంవారు సమర్పించిన స్వాగత పత్రానికి సమాధానమిస్తూ చెప్పారు. "అనేక చట్టాలలో పరస్పర వైరుధ్యాలూ, పునరుక్తి దోషాలు, ఒక విషయం పేర్వేరు చట్టాల క్రిందికి రావటం మన కనుభవైక వేద్యమే. అంతేకాదు. మన న్యాయపరిపాలన (జూరిస్ ప్రూడెన్సు) మూలసిద్ధాంతాలే ఆ చట్టాలలో మారిపోతున్నాయి. దోషిఅని రుజువయ్యే వరకూ వ్యక్తి నిర్దోషి అనే మూలసూత్రాన్ని అతిక్రమిస్తు డెటెన్షన్ విధానాలు చట్టక్రిందులు చేశాయి. రుజువు కానిదే నిర్బంధించవచ్చునా అంటే, రుజువుల కోసం కూర్చుంటే రాజ్యం నడవదు. రుజువైన ప్రజలను పోయినప్పుడు రుజువుల కోసం కూర్చోరాదు అంటున్నారు. ఈ విషయాన్ని న్యాయ పరిపాలనానుభవం గల మీబోటివారు సమగ్రంగా విచారించి సలహా లివ్వాలి." అని కూడా వారన్నారు.

న్యాయవాద సంఘ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ విల్లూరి వెంకట్రావు శ్రీ పి. విశ్వనాథరావుగారు, జిల్లాజడ్జీ శ్రీ కె. కృష్ణారావు, అడిషనల్ జిల్లాజడ్జీ శ్రీ కె. నరసింహా చెట్టియార్, యితర న్యాయాధికార్లు మంత్రిగార్కి స్వాగతం యిచ్చారు.

అనంతరం సంఘాధ్యక్షులు శ్రీ విల్లూరి వెంకట్రావుగారు స్వాగత పత్రం చదివి సమర్పించారు.

స్వాగత పత్రంలో ఈ క్రింది విషయాలు చెప్పబడ్డాయి.

"ఈ మధ్యకాలంలో మన రాష్ట్రంలో చేయబడిన చట్టాలు అసంఖ్యాకంగానూ, అతిక్లిష్టంగానూ ఉంటున్నవి. [illegible] చట్టాలు నిజంగా అవసరమా, ఇంతకన్న [illegible] తో, [illegible] అనే భావం కలుగుతున్నది. అదేకాక, శాసన సభవారు చట్టాల అర్థం మాత్రం స్థూలంగా నిర్ణయించి, ముఖ్యమైన వివరాలన్నీ నియమాలు తయారు చేసే అధికారులకు వదిలి వేయటం పరిపాటైంది. ఈ విధానం వలన అనేక చట్టాలలో, వాని క్రింద నియమాలలో పరస్పర వైరుధ్యం ఏర్పడుతోంది. ఇందువల్ల ఎంతో సమర్థులైన న్యాయవాదులైనా, ఈ చట్టాలనూ, నియమాలనూ భాష్యీకరించడంలో తబ్బిబ్బౌతున్నారు. మద్రాసు వ్యవసాయదార్ల రుణ విమోచన చట్టమూ, మద్రాసు ఇండ్ల అద్దెల కంట్రోలు చట్టమూ, మద్రాసు ఎస్టేటు ల్యాండ్సు చట్టమూ, దాని సవరణలూ యిందుకు ప్రబలమైన ఉదాహరణలు. ఈ చట్టంలో ఉన్న లోపాలతో బాటు వీనిపై వివిధ న్యాయాధికారులు చేస్తున్న పలువిధాలైన భాష్యాలు కూడా, న్యాయపరిపాలనను క్లిష్టతరం చేస్తున్నాయి. మీ పరిపాలనాకాలంలో ఈ లోపాలన్నీ సవరింపబడగలవని ఆశిస్తున్నాము.

కోర్టు ఫీజు తగ్గించాలి

ప్రస్తుతమున్న సివిల్, క్రిమినల్ ప్రొసీజరు కోడ్‌లను సవరించే విషయం భారత ప్రభుత్వంవారి ఆలోచనలో వున్నదనీ, కోర్టు ఫీజు ఆకు మొదలైనవాని విషయంలో త్వరలో నే బిల్లులు ప్రవేశపెట్టనున్నారనీ మనకు తెలిసినవిషయమే. కాని రాష్ట్రాలన్నీ స్థానికంగా తమ అనుభవాలను కేంద్రానికి తెలిపినగాని, వారిపని సుకరం కాగలదు. కోర్టు ఫీజు మొదలైనవాని విషయంలో మనరాష్ట్రంలోని చట్టాలు ప్రజలకు బాధాకరంగా ఉన్నాయని మా అభిప్రాయం. కోర్టు ఫీజు మొదలైన ఖర్చులు చాలా హెచ్చుగా ఉండటంవల్ల అవి భరింపలేక అనేకమంది న్యాయంపొందలేక పోతున్నారు. దావాలు, అప్పీళ్లు, అపికేషనులు మొదలైనవాటిని ప్రత్యేక వర్గాలుగా విభజించి, వాటి స్వభావాల కనుగుణంగానూ, వాటి విలువ కనుగుణంగానూ చెల్లింపవలసిన కోర్టు ఫీజులు నిర్ణయించాలి. 1943 నుండే దస్తావేజుల స్టాంపు ఫీజులు హెచ్చింపబడినవి. అందువల్ల వానిని తప్పించుకొనే నిమిత్తం ప్రజలు అనేక ఉపాయాలు అవలంబిస్తున్నారు. కనుక దానిని సహేతుకమైన విధంగా తగ్గించడమే ఇందుకుపాయము.

న్యాయమూర్తుల నియామకం

న్యాయాధికార్ల నియామకం విషయంలో ఇంతవరకూ, కొంతమందిని అధికార వర్గంలోంచి, కొంతమందిని న్యాయవాదుల్లోంచి నియమించడం ప్రస్తుత విధానంగా ఉన్నది.

అట్లుగాక, మొత్తంగా అందరిని న్యాయవాదులలో నుండే నియమిస్తే, న్యాయపరిపాలనా సౌష్ఠవమూ, గతి స్థిరతా పెంపొందగలవని మా అనుభవాన్ని బట్టి చెప్పగలము, న్యాయవాదుల్లో ఒకరిని జడ్జిగా గాని, మేజిస్ట్రేటుగా గాని నియమించేటప్పుడు, అది అతని ప్రతిభ, సామర్థ్యమును బట్టి ఉండాలి గాని, అతడు కొంతకాలం ఏదో ఒక వృత్తిలో [illegible] ఉండరాదు. న్యాయవాదులలో నుండి జిల్లా మునసబులను నియమించడంలో కనీసం 10 సంవత్సరాలు వృత్తిలో అనుభవమున్న వారిని నియమిస్తే, న్యాయపరిపాలన ఇంతకన్నా సౌష్ఠవంగా ఉండగలదు.

ఆంధ్ర హైకోర్టు స్థాపన విషయంలో, ఏలూరులో కూడా అందుకవసరమైన భవన వసతి యితర సౌకర్యాలు అన్ని ఉన్నాయి కనుక ఏలూరి అర్హతలు కూడా పరిగణించవలసిందనీ, సంచార హైకోర్టు స్థాపించే విషయం కూడా ప్రభుత్వ ఆలోచనలో వున్నది కనుక కనీసం, ఆ సంచార కార్యక్రమంలో ఏర్పరచబడే స్థావరాలలో ఏలూరును కూడా ఒకటిగా పరిగణింపవలసిందని కోరుతున్నామని, స్వాగత పత్రంలో ఉదహరింపబడింది.

స్వాగత పత్రం తరువాత శ్రీ వండూరి వెంకట సుబ్బారావుగారు, శ్రీ విశ్వనాధంగారు రాజకీయవేత్త, ప్రజాసేవకుడు, న్యాయవాది, మంత్రి మాత్రమే కాక, మధురమైన పదములు, గేయములూ రచింపకల కవియనీ, వారి కవిత్వం విషయం కొంతమంది మిత్రులకు మాత్రమే తెలుసుననీ అన్నారు.

శ్రీ కంభంమెట్టు నారాయణరావుగారు, ఇంతవరకూ, హైకోర్టు జడ్జీల నియామకంలో మద్రాసు నగరంలో న్యాయవాదులుగా ఉంటున్న వారిని మాత్రమే నియమించడం, జిల్లా ప్రాంతాలలో ఎంతమంది సమర్థులున్నా వారిని పురస్కరించుకోకపోవడం జరుగుతోందనీ, ఆంధ్ర రాష్ట్రం రావడంలో మద్రాసు మనకు పోయింది కనుక, ఆంధ్ర రాష్ట్ర హైకోర్టు జడ్జీల నియామకంలో నైనా, జిల్లాలలో వృత్తిలో ఉన్న వారిని కూడా అర్హులుగా పరిగణిస్తారని ఆశిస్తున్నామన్నారు. అంతేకాక, వివిధ చట్టాలక్రింద ట్రిబ్యునల్సును నియమించడంలో, న్యాయవాదులను నియమించాలనీ, ఉద్యోగం విరమించిన వారిని తెచ్చి పెట్టుకోరాదనీ, అన్నారు.

శ్రీ విశ్వనాధంగారి సమాధానం

స్వాగత పత్రానికి సమాధానమిస్తూ శ్రీ విశ్వనాధంగారీక్రింది విషయాలు తెలిపారు. "నేనెక్కడికి వెళ్ళినా, నా న్యాయవాద మిత్రుల వద్దను వెళ్ళనిదే ఉండను. ఎందుకంటే, నేను వారిలో ఒకనిని అవడంవల్లనేమో, కాని వారిని కలుసుకుంటే, అనేక విషయాలలో వారు మంచి సలహా ఇవ్వగలరని నమ్మి వారిలో ఒకణ్ణి. ఒక పెద్దమనుష్యుడు, న్యాయవాద వృత్తి, యితరుల కష్టం నిర్జించే వృత్తి అనీ, దేశానికి ఏమీ ఉత్పత్తి చేయనిది, నిరర్థక వృత్తి అనీ, ఎవరో అన్నారు. వారు ప్రథమంలో న్యాయవాదిగా ఉండే, రాజకీయవాదిగా మారినవారే. వారిప్పుడైనా తమ దురభిప్రాయాలు మార్చుకోగలరని ఆశిస్తున్నాను.

వీరు కోర్టుఫీజు తగ్గించవలసిందని సూచించారు. మద్రాసు రాష్ట్రంలో కోర్టుఫీజు హెచ్చు చేసేందుకు చట్టం చేయబడలేదని ఎవరో చెప్తున్నారు [illegible] తగ్గించాలనే ఉంది గాని తగ్గించే విధానం కన్పడటంలేదు. విలువని బట్టి తగ్గించవచ్చునని వారన్నారు కాని, అన్ని పరిస్థితులలోనూ విలువను బట్టి తగ్గించటంలో కూడా కొన్ని చిక్కులున్నాయి.

చాలా మందికి న్యాయ నిర్వహణ కయ్యే ఖర్చు విషయంలో నిజం తెలియదు. కాని పరిశీలించిచూస్తే, న్యాయనిర్వహణ ఖర్చులన్నీ చెల్లిన మొత్తానికన్నా ఇందుకుపల్ల వచ్చే ఆదాయం చాలా హెచ్చు అని తేలగలదు. కాని, న్యాయనిర్వహణవల్ల వచ్చే ఆదాయం ఒకచోట ఖర్చు ఒకచోట చూపించడం ఖర్చులలో సంబంధించని పద్దులు చేర్చడంవల్ల ఈసత్యం ఎవరూ గుర్తించలేదు. ప్రస్తుతం, న్యాయాన్ని పొందగోరి కోర్టుకు వచ్చేవాడే, న్యాయ నిర్వహణ ఖర్చంతా పూర్తిగా భరిస్తున్నాడు. అంతేకాని, యితర విధమైన పన్నులవల్ల వచ్చే ఆదాయం ఎంతమాత్రమూ యిందుకు ఖర్చు కావటం లేదు. బడ్జెటులో సరియైన మార్పులు చేసే 1, 2 సంవత్సరాలలో న్యాయ పరిపాలనలోని లోటుపాట్లను పూర్తిచేసేందుకు తిప్పక వీలుకలగగలదు 2 సం॥ ఓపికపడితే మీకు కావలసిన భవనాలు, సౌకర్యాలూ, సదుపాయాలూ చేయగలమని గట్టిగా చెప్పగలను.

న్యాయస్థానాల్లో నిర్ణయాలు జరగడంలో చాలా ఆలస్యం జరుగుతోందనే విషయం అందరికీ తెలిసిన దే దానికి కారణమేమో దానిని నివారించడం ఎలాగో మీరు సూచించాలి.

ప్రస్తుతం న్యాయపరిపాలనా యంత్రంలో అధికారుల బుజావరన విషయంలో, ఎటి అపోహాలూ లేవు గాని క్రింది ఉద్యోగస్థుల నడవడి విషయంలో చాలా లోపాలున్నవన్న విషయం, అధికార్లకూ న్యాయవాదులకూ తెలిసిన సంగతే. ఈ లోపాలను అరికట్టి న్యాయశాఖా నిర్వహణ నిర్దుష్టం చేయాలి అన్నారు.

అనంతరం న్యాయవాద సంఘం వారు మంత్రిగార్కి ఆల్పాహార విందు చేశారు. సంఘ కార్యదర్శి శ్రీ పి. విశ్వనాథరావుగారు వందన సమర్పణం చేశారు.

రెండవ యం. బి, బి. యస్. పరీక్ష ఫలితాలు

మద్రాసు, డిసెంబరు 17: మద్రాసు విశ్వవిద్యాలయంవారు ఈ డిసెంబరులో జరిపిన 2వ యం. బి. బి. యస్. పరీక్షఫలితాలు సోమవారం (21 తే) సాయంత్రం పత్రికలలో ప్రకటింపబడును.

సినిమా

నగరంలో సినిమాలు

థియేటరు	చిత్రం
కాసినో, బ్రాడ్వే, సరస్వతి	మనంపోల మాంగళ్యం (తమిళం)
శ్రీకృష్ణా, ఉమా, స్టార్	వంజన్ ,,
వెల్లింగ్టన్	అవ్వయార్ ,,
ప్రభాత, చిత్రా, సయాని	అవన్ ,,
సన్	నాళ్వర్ ,,
కినిమా సెంట్రల్	మర్మయోగి ,,
కామధేను, క్రౌన్, శివశక్తి, బ్రైటన్	జీవదాసు ,,
నెలెక్టు	అనార్కలీ (హిందీ)
అశోక్, రాజకుమారి	వాపీ ,,
స్టార్	ఝమేలా ,,
మిడ్‌లాండ్	Du Barry wrs a Lady
మినర్వా	Meet the Invistble man
న్యూఎల్ఫిన్‌స్టన్	East of Java
న్యూగ్లోబ్	Semirole
రాక్సీ	Pony Express
ఓడియన్	Scared stiff

కృష్ణాజిల్లాలో వేరు సెనగ వాణిజ్య కేంద్రాలు

ఆంధ్రగవర్నరు ఉత్తరువు

కర్నూలు, డిసెంబరు 17: వేరుసెనగకాయల క్రయవిక్రయ వాణిజ్యానికిగాను కృష్ణా జిల్లాలోని విస్సన్నపేట, గంపలగూడెం, తిరువూరు, ఆగిరిపల్లి గ్రామాలలో కేంద్రాలు నెలకొల్పవలసిందిగా కృష్ణాజిల్లా మార్కెటింగ్ కమిటీలకు గవర్నరు ఉత్తరువులిచ్చారు.

(స్వ. వి.)

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., Madras.